18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 6 నవంబరు 2024 పేజీలు 8





# పాలన మారింది పద్ధతి మార్చుకోండి

**నిర్లక్ష్యంగా ఉంటే సస్పెండ్ చేస్తా**

**అభివృద్ధిలో ఒంగోలు రూపురేఖలు మారాలి**

**ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, పారిశుద్ధ్యం మెరుగుపడాలి**

**ఒఎంసీకి ఆదాయం పెంచేలా ఉద్యోగులు పనిచేయాలి**

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఉద్యోగులకు దిశా నిర్దేశం**

**ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి: ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :బాధ్యతగా పని చేయండి, లేదంటే సస్పెండ్ చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఉద్యోగులకు హెచ్చరించారు. మంగళవారం ఒంగోలు పరిధిలోని బృందావన్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌తో పాటు

మిగతా 3లో



నాగులచవితి పర్వదినం సందర్భంగా ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద కొలువై వున్న నాగేంద్ర స్వామిపుట్ట వద్ద నాగేంద్రునికి మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు ఆవు పాలు సమర్పించి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు.



# సమన్వయంతో పనిచేద్దాం

**జిల్లా అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించిన ప్రజాప్రతినిధులు**

**పర్యాటక కేంద్రంగా మారనున్న సూర్యలంక బీచ్: డిఆర్‌సిలో ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారథి**

**పంట కాల్వల ఆధునీకరణ చేపట్టాలి: మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అధికారుల పర్యవేక్షణ లోపంతో సాగునీటి సమస్యలు: మంత్రి అనగాని సత్యప్రసాద్**

బాపట్ల, మేజర్‌న్యూస్: అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసినప్పుడే అభివృద్ధి పట్టాలపై బాపట్ల పయనిస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఆయన తొలిసారి బాపట్లకు రావడంతో అధికారులు, ప్రజల నుంచి ఘన స్వాగతం లభిం చింది. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం డిఆర్‌సి సమావేశంలో

మిగతా 3లో








# ఉపాధి పనుల్లో రూ.5 కోట్ల అవినీతి

**సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులు**

**పనులు చేయకుండా బిల్లులు చెల్లింపు**

**రికవరీకి ఆదేశించిన డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి మొత్తం రూ.9 కోట్ల పనులకు చెల్లింపులు జరగ్గా సుమారు రూ.5 కోట్ల అవినీతి అక్రమాలు జరిగాయి. నిధులు స్వాహా చేసినట్లు గుర్తించి

మిగతా 3లో



# గోతుల్లేని రహదారులుగా మారుస్తాం

**యాజిలి వద్ద భూమిపూజ చేసిన ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి**

**యుద్ధప్రాతిపదికన గోతుల పూడ్చివేత: మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**సుఖ ప్రయాణం కోసం ప్రభుత్వం నిర్ణయం: కలెక్టర్ జె.వెంకటమురళి**

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళ వారం జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆయనకు ఘన స్వాగతం లభించింది. పీవీపాలెం యాజిలి వద్ద గుంతల రహిత కార్యక్రమానికి మంత్రి పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కలిసి భూమిపూజ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి తేనీరు తాగుతూ వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యం, పనిముట్ల వివరాలపై ఆరా తీశారు. వేతనాల చెల్లింపులు, వారి కుటుంబ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలోని 2,200 మంది పారిశుద్ధ్య





కార్మికులకు పనిముట్లు, ప్రాథమిక వైద్య కిట్లు ఇవ్వడానికి రూ.46 లక్షలు నిధులు అవసరమని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి పార్థసారథి కలెక్టర్‌తో మాట్లాడి తక్షణమే జిల్లా మినరల్ ఫండ్ నుంచి నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు మంత్రిని ఘనంగా సత్కరించారు.

జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు. జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిధు లందరితో కలిసి పని చేస్తామన్నారు.

మిగతా 3లో

## అగ్నికి ఆహుతియైన పూరిల్లు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్ర మైన వేమూరులో మంగళ వారం ప్రమాదవశాత్తు సంభవి ంచిన అగ్ని ప్రమాదంలో పూరి ల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. గ్రామానికి చెందిన చిలకా ఏసుబాబు గృహంలో మధ్యా హ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా మంటలు చెలరేగ టంతో చుట్టుప్రక్కల ఉన్నవారు నీళ్లు చల్లి మంటలను ఆర్పివేశారు, ప్రమాదంలో ఇంట్లో ఉన్న వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ 50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు కుటుంబ సభ్యులు తెలియ జేశారు. మం టలు పూర్తిగా ఆరిపోయిన తర్వాత అగ్నిమాపక సిబ్బంది వచ్చి కాలిపోయిన గృహాన్ని పరిశీలిం చారు.రెవెన్యూ అధికారులు అగ్నిప్రమాద బాధితులను పరామర్శించి, ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రకృతి వ్యవసాయం పట్ల రైతాంగం అవగాహన పెంచుకోవాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: రైతులు సాగు ఖర్చులు తగ్గించు కుని అధిక దిగుబడులు సాధించేందుకు పకృతి వ్యవసా యం పట్ల అవగాహన పెంచుకోవాలని రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్ బాబు అన్నారు. మ ంగళవారం రేపల్లె రూరల్ మండలం కారుమూరు, మోర్ల వారి పాలెం, గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్య క్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెం చుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచిం చారు. మానవ ఆరోగ్య విషయాలపై రైతులకు అవగాహ న కల్పి ంచారు. సమగ్ర ఎరువులు వాడకం గురించి అవ గాహన కల్పించడం జరిగింది తదుపరి పంట పొలాల ను వ్యవ సాయ అధికారి పరిశీలించి రైతులకు తగు సూ చనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు నికేష్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## యానాది సామాజిక వర్గానికి ఆధార్ కార్డు నమోదు వేగవంతం



రేపల్లే, మేజర్‌న్యూస్: మండలంలోని యానాది కులాల కుటుంబాల సభ్యులకు ఆధార్ కార్డు నమోదు కార్యక్ర మం వేగవంతం చేస్తున్నామని తహశీల్దార్ మోర్ల శ్రీనివా సరావు అన్నారు. రేపల్లె మండలం లో గల గ్రామపంచా యతీలో ఆధార్ కార్డు లేని యానాది కులాలకు చెంది న వారందరికీ చో డాయిపాలెం,కైతేపల్లి, విశ్వేశ్వరం, పోటుమెరక, రాజు కాల్వ,గ్రామాలలో గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆధార్ కార్డు లేని వారి వివరాలను సేకరించి గ్రామ పెద్దలతో పంచనామా నిర్వహించి డాక్యుమెంటేషన్ పూర్తి చేయడమైందని తహ శీల్దార్ తెలిపారు. ఆధార్ కార్డ్ నమోదుపై ఎస్టీ యానాదు లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ రాంబాబు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగుల చవితి వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం నాడు నాగుల చవితి వేడుకను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు ప్రతి ఒక్క మహిళ దగ్గర్లో ని పుట్ట దగ్గరికి వెళ్లి నాగుపాములకు పాలు కోడిగుడ్లను సమర్పించుకున్నారు మండల కేంద్రంలోని వెలిగండ్ల సచివాలయం దగ్గర ఉన్న పుట్టకు మొగులూరు చెరువు కట్ట దగ్గర ఉన్న పుట్టకు కంకణంపాడులోని పుట్టకు వం దలాదిమంది తరలి వెళ్లి పూజలు నిర్వహించుకున్నారు.

# దైవాన్ని భక్తితో పూజిస్తే జీవితాలు సంతోషంగా ఉంటాయి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: దైవాన్ని భక్తితో పూజిస్తే మన జీవితాలు సంతోషంగా ఉంటాయి అని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్ర సాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండ లం లోని గూడవల్లి గ్రామంలో విచ్చేసి ఉన్న శ్రీ వల్లిదేవి దేవా సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాగుల చవితి రోజు సుబ్రహ్మణ్య స్వామిని దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉంది. నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని స్వామివారిని కోరుకున్నాను అని ఆయన తెలిపారు. ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, ఆలయ ధర్మకర్త ప్రతిపాటి రామ్మోహన్రావు, వీరంకి వెంకట శివ, గోగినేని భాను, రామినేని వెంకటేశ్వరరావు, ఆలపాటి నరేంద్ర, తోట సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలకు కంప్యూటర్ హామీ ఇచ్చిన దొడ్డ వెంకట సుబ్బారెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైనకస్తూరి బా బాలికల పాఠశాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పెళ్లిరోజు సందర్భంగా కంప్యూ టర్ ఇస్తానని హామీ ఇచ్చారు.తొలుత పాఠశాలలో ఎమ్మెల్యే దంపతుల పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీరామ సుశీల పాఠశాలలో కం ప్యూటర్ అవసరం ఉందని దొడ్డ వెంకట సుబ్బారెడ్డినీ కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించి కంప్యూటర్ ఉంచేందుకు సుముఖం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారిని ఉపాధ్యాయులు విద్యార్థులు దొడ్డ సుబ్బారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి నాయకులు కొండు విజయ భాస్క ర్ రెడ్డి ఏరువ చెంచు రెడ్డి అద్దంకి నారాయణ కారం పూడి వెంకటేశ్వర్లు సొలోమోను రాజ్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ ద్వారంను ప్రారంభించిన అనగాని శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గూడపల్లి గ్రామం లో వే చేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ముఖ ద్వారం ను రేపల్లె రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్లస్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అన గాని శివప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. అలాగే ఆల య ప్రాంగణంలో కళ్యాణ మండపానికి శంకుస్థాపన నిర్వహి ంచారు. రెండు లక్షల 50 వేల రూపాయలతో కళ్యాణ మం డపాన్ని నిర్మిస్తున్న కమ్మెల రామయ్య పెరవపాలెం గ్రామ వస్తువులు, అలాగే మూడు లక్షల 50 వేల రూపాయలతో ముఖద్వారాన్ని నిర్మించిన గూడవల్లి వస్తువులు గడ్డిపాటి రామ్మోహన్రావు(చిన్నబ్బాయి)లను అనగాని శివప్రసాద్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, ఎం ఆర్ కే మూర్తి, దివి రాంబాబు, ఆలపాటి నరేంద్ర, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, వీరంకి వెంకట శివ, గోగినేని భాను, తోట సుబ్బారావు, ఆలయ ధర్మకర్త గడ్డిపాటి రామ్మోహన్రావు, రామినేని వెంకటేశ్వరరావు, గోగినేని వసుధ, ఉయ్యూరు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కవితా సారథి దాశరథి 37వ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నిజాం నిరంకుశ పాలనను ఎదురొడ్డి పోరాడిన విప్లవ కవి దాశరథి అని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు.బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన దాశరథి 37వ వర్ధంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ ఆధ్యక్షత వహించారు. దాశరథి 600 సినిమాలకు దాదాపు రెండువేల పైచిలుకు పాటలు రచించి తెలుగు సంగీత సాహిత్య ప్రియులను అలరించారని అన్నారు. ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ దాశరథి ఒకవైపు అంగారాన్ని మరోవైపు శృంగారాన్ని వ్యక్తపరచిన ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఆ చల్లని సముద్ర గర్భం అనే పాటలో ప్రపంచ పరిణామాన్ని, ప్రజల జీవన పోరాటాన్ని చాలా గొప్పగా అభివ్యక్తీకరించారు అని అన్నారు. ఆ పాటలో శాంతియుత సమ సమాజ నిర్మాణాన్ని ఆకాంక్షించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దాశరథి విరిసిన వెన్నెలవో, తనివి తీరలేదే, ఈవేళ నాలో ఎందుకో ఆశలు ,విన్నవించు కోనా చిన్న కోరికా, రారా కృష్ణయ్య, పాడెద నీ నామమే గోపాలా, మదిలో వీణలు మ్రోగే ,వంటి మనోహర గీతాలు రచించి తెలుగు సినీ సాహితీ రంగంలో నవరసాలు నింపారని అన్నారు. ఈ సభలో మర్రి మల్యాద్రి రావు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, కే కాళిదాసు, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు దాశరథి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## అంగరంగ వైభవంగా నాగుల చవితి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజావున మహి ళా భక్తులు పుట్టలలో పాలు పోసి ము క్కులు తీర్చుకున్నారు. పుట్టలో పాలు పోసేందుకు భక్తులు క్యూ కట్టారు. దీంతో చీలు రోడ్డు పక్కన రుక్మిణి సమే త పాండురంగ స్వామి దేవాలయం, రెం డో వార్డు రామకృష్ణాపురం నందు ఉన్న నాగేంద్ర స్వామి దేవాలయం ఆవరణలో భక్తుల రద్దీతో సందడి నెలకొంది.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండలం కొ ల్లూ రు గ్రామం బస్టాండ్ సెంటర్ నందు జరు గుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమో దు కార్యక్రమము మరియు పట్ట బద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం ను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలి యపరి చి న కొల్లూరు మండల తెలు గుదే శం పార్టీ అధ్యక్షుడు మైనేని ముర ళీకృష్ణ. తదుపరి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓ టు నమోదు కార్యక్రమం జరిగింది.

## వైసీపీ నేతలను సన్మానించిన పోశం



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకా శం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మరియు మాజీ మంత్రివర్యులు కారుమూరి వెం కట నాగేశ్వరరావు మొట్టమొదటిగా ప్రకా శం జిల్లా వైస్సార్సీపీ కార్యాలయం కి విచ్చే సిన సందర్భంగా వారిని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు పార్టీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి. శివ ప్రసాద్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ మరి యు మాజీ ఎంపీపీ పోశం మధుసూ దనరెడ్డి వారికి ఘన స్వాగతం పలికి ఘన ంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జి. శ్రీకాంత్ రెడ్డి, గువ్వల శ్రీ ను వాసులరెడ్డి, జక్కుల రామ కృష్ణ, , భిమి రెడ్డి నాగ మళ్ళీశ్వర రెడ్డి. తిరు పతయ్య, యారం రమణ రెడ్డి పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల జీవో ఒప్పందాలను వెంటనే విడుదల చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆశవర్కర్స్ సమస్యలపై కు టుంబ సంక్షేమ శాఖ అధికారులు యూనియన్ నాయ కులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని ఏపీ ఆశ వర్కర్స్ యూని యన్ సిఐటియు వెలిగండ్ల మండల కమిటీ మంగళ వారం ఆశాడే సందర్భంగా డిమాండ్స్ తో కూడినత వినత పత్రం సిహెచ్ఓ కోటిలింగం గారికి అందజే యడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈయన నాయ కురాలు వై విజయ కుమారి మాట్లాడుతూ 9 నెలల కావస్తున్న జీవోలు విడుదల కాకపోవటంతో ఆశ వర్క ర్స్ తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని, అనేకమ ంది ఆశా వర్కర్స్ ను రిటైర్మెంట్ చేశారని 60 నుండి 62 సంవత్సరాల వయసు పెంపదల జీవో రాకపో వడంతో ఆశ వర్కర్లు తీవ్ర ఆందోళన కు గురవుతు న్నామని, రిటైర్మెంట్ బెనిఫిట్ కూడా అందలే దని ,అనేకమంది ఆశ వర్కర్లు ఈ కాలంలో మరణించారని వీరికి బీమా సౌకర్యం కూడా వర్తించలేదని, ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ పని చేయని సెల్ ఫోన్స్ తో మెజారిటీ ఆశలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ఒక గంట పర్మిషన్ కోసం ఒకరోజు సెలవు కోసం అధికా రులు దయా దక్షిణాలపై ఆధార పగల్సి వస్తుందని సెలవు కావాలంటే ప్రత్యమ్యంగా మరో ఆశ వర్కర్ పేరు సూచించి ఆమెతో ఆ వర్కు చేయించి నట్లు యితే నే సెలవు కానీ పర్మిషన్ కానీ ఇస్తామని అధి కారులు వ్రాతపూర్వకంగా లెటర్స్ తీసుకుంటున్న పరిస్థి తి కొన్ని జిల్లాలు ఉందని ఆశా వర్కర్ 1 లేదా రెండు రోజు లు సెలవు తీసుకున్నప్పటికీ తన వర్క్ తానే తర్వాత చేసు కుంటుందని ఈ విషయాలన్నింటినీ అనేక సందర్భాలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, కొత్త రికార్డ్స్ ఏప్రిల్ ఒకటి నుండి నిర్వహించి ఉండగా నేటి వరకు సప్లై చేయలేదని, జీవోలు విడుదల కోసం నవంబర్ 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందో ళనకు రాష్ట్ర యూనియన్ పిలుపునిచ్చారన్నారు. ఆశ వర్కర్స్ అచ్చమ్మ,అంజమ్మ, ఫాతిమాబిబి,రత్తమ్మ, బాలం కమ్మ,ఈశ్వరమ్మ,పద్మ,రమణమ్మ పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేద్దాం



**మొదటి పేజీ తరువాయి** చర్చించిన అంశాలపై మంత్రి పార్థసారథి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి రెండు స్థానాల్లో ఉండేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాకు 95 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని, పర్యాటకంగా వివిధ ప్రాజెక్టులతో అభివృద్ధి చేయగలిగితే అన్ని రంగాలలో రాణించగలమన్నారు. గోవాలో ఏమీ లేకపోయినప్పటికీ పర్యాటక ప్రాంతంగా ప్రాచుర్యం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ.. సూర్యలంక బీచ్ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. బీచ్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి నివేదిస్తే తక్షణమే అమలులోకి తెస్తామని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తామన్నారు. జాబ్‌కార్డులు ఇచ్చిన వారందరికీ ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పని దినాలు కల్పించాలన్నారు. 2.64 లక్షల మంది కూలీలు, ఉపాధి పనులు చేపట్టడానికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ పనులు చేయకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ఉపాధి పనులు చేయకపోతే జిల్లా అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాపట్లలో ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. అక్రమాలు జరిగినచోట సమగ్ర విచారణతో చర్యలు తీసుకోవాలన్నారు. పలు ఆరోపణలపై పరిశీలించాలన్నారు. అలాగే డిఆర్డీఏ పరిధిలోని వివో లీడర్లపై ఫిర్యాదులు వస్తున్నాయని విచారణ జరిపించాలన్నారు. పొదుపు మహిళల సొమ్ము కాజేస్తున్న అంశాలపై దృష్టి సారించాలన్నారు. పంటకాల్వల ఆధునికీకరణ పనులు జిల్లాలో వేగంగా చేపట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పంట కాలువలలో నీటి ప్రవాహంపై అధికారులు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాల్వల లాకుల వద్ద లస్కర్లను తక్షణమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. నీటి విడుదల సమయంలోనే కాలువల మరమ్మతు పనులు ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. కాల్వల నిర్వహణ, పర్యవేక్షణ లోపంతోనే పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా కొన్ని కాల్వలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటిని నిలిపి వేగంగా పనులు చేసి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే బాపట్ల జిల్లా పురోభివృద్ధిలోకి పయణిస్తుందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో నకిలీ ధ్రువీకరణ పత్రాలు ఉంటే విచారించి తొలగించాలన్నారు. అక్రమాలు జరగడానికి వీలులేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను అందించే బాధ్యత అధికారులదేనన్నారు. జలవనరులశాఖ అధికారులు క్షేత్ర పరిశీలన లేకపోవడంతోనే చివరి భూములకు సాగునీరు అందడం లేదన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమే సాగునీటి సమస్యలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ బాపట్ల లక్ష్యంతో యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుం దని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గుంటూరు ఛానల్ విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని శాసన మండలి సభ్యులు కె లక్ష్మణరావు అన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ జరిగితే 25వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. షేధిత భూముల జాబితా నుంచి పట్టా భూము లను తొలగించాలని శాసనమండలి సభ్యులు టి మాధవరావు కోరారు. డిఆర్‌సి సమా వేశంలో అంశాలను అజెండాలో చేర్చాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భారతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లస్కర్ల నియామకం వేగంగా చేపట్టి సమస్యల పరిష్కరించాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మంత్రిని కోరారు. ఉచిత ఇసుక విధానం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇసుక సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు కావడం లేదని చీరాల ఎమ్మెల్యే ఎం మాల కొండయ్య మంత్రి దృష్టికి తెచ్చారు. చీరాల పర్చూరు నియోజకవర్గంలో ఇష్టం వచ్చినట్లు క్షేత్రస్థాయిలో ఇసుక కొందరు అక్రమంగా తవ్వుకొని వెళ్తున్నారని చెప్పారు. అక్రమ తవ్వకాలను అరికట్టాలన్నారు. ఇసుక తవ్వకాలకు ఏ ప్రాంతంలో అనుమతులు ఇచ్చారో స్పష్టంగా తెలపాలని కోరారు. కేడబ్ల్యాడి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలన్నారు. సక్రమంగా నీరందక రైతులు నష్టపోతున్నారని వివరించారు. రైతులను దృష్టిలో పెట్టుకొని సాగునీరు అందరికీ సమానంగా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో రూ.5 కోట్ల అవినీతి

**మొదటి పేజీ తరువాయి** రికవరీకి ఆదేశించినట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఇటీవల సామాజిక తనిఖీ బృందాలు ఉపాధి పనులపై గ్రామాల్లో నిర్వహించిన సర్వే వివరాలకు సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహించిన సర్వే వివరాలను బృందాలు వివరించారు. ఈ సందర్భంగా మండలంలో పంచాయతీలలో పనులు చేయకుండా బిల్లులు చెల్లింపు, బోగస్ మస్టర్లు, ఫోర్జరీ సంతకాలు చేయడం, చెరువుల్లో కొలతలు వ్యత్యాసం ఉండటం, చనిపోయిన వారిపేర్లు మీద బిల్లులు చెల్లించడం తదితర అవినీతికి ఉపాధి సిబ్బంది పాల్పడినట్లు గుర్తించడం జరిగినట్లు డిఆర్పీలు వివరించారు. పెదగోగులపల్లె గ్రామానికి చెందిన పలువురు రైతులు మొక్కలకు కొంతమేర బిల్లులు చెల్లించినట్లు పిడి దృష్టికి తీసుకురాగా ఎం.బుక్ తయారుచేసి బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిఎస్ పురం 72.90 లక్షలు, ఉప్పలపాడు 46.30 లక్షలు, పులగూరపల్లె 45.35 లక్షలు, బోయమడుగుల 40.77 లక్షలు, అంబవరం 13.64 లక్షలు, కంభంపాడు 9.99 లక్షలు, వి.బైలు 18.92 లక్షలు, కె.అగ్రహారం 32.97 లక్షలు, చెర్లోపల్లి 21.10 లక్షలు, చింతపూడు 24.15 లక్షలు, ఆనికాళ్ళపల్లె 5.23 లక్షలు, అరివేముల 38.92 లక్షలు, పెదగోగులపల్లె 29.01 లక్షలు, రెడ్డిగారికొత్తపల్లి 20.63 లక్షలు, వెంగనగుంట 12.65 లక్షలు, నల్లమడుగుల 9.25 లక్షలు, చెన్నపునాయునిపల్లె 11.62 లక్షలు, అయ్యలూరివారిపల్లె 2.56 లక్షలు, రేగులచెలక 5.03 లక్షలు, కోవిలంపాడు 5.28 లక్షల మేర అవినీతి జరిగినట్లు డిజిపేట, అంబవరం కొత్తపల్లి, పెదరాజుపాలెం పంచాయతీలలో వేలల్లో జరిగినట్లు వివరించారు. డ్వామా పిడి మాట్లాడుతూ మండలంలో ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలు గుర్తించినట్లు బిల్లులు డ్రా చేశారే తప్ప పనిమాత్రం లేదని అంచనాల తయారీలో ఎక్కువ లోపాలు జరిగినట్లు తెలిపారు. అదేవిధంగా పెద్ద మొత్తంలో ఉపాధి పనుల్లో అవినీతి జరగడంపై అసహనం వ్యక్తంచేసి పనిప్రదేశంలో బిల్లులు చెల్లింపునకు తగిన కొలతలు చూపించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా వాస్తవ అంచనాలు గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని క్షేత్రసహాయకులు ఇలాంటి పొరపాట్లు జరగకుండా భాద్యతగా పనిచేయించాలని, అవినీతి అక్రమాలకు పాల్పడిన భాద్యుల నుంచి నిధులు రికవరీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లావిజిలెన్స్ అధికారిణి పి.ఝాన్సీరాణి, ఎపిడిలు రాజారావు, వెంకటస్వామి, విజిలెన్స్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ సురేష్‌కుమార్, యస్ఆర్‌పి టి.వెంకటేశ్వరరావు, ఉపాధి అధికారులు, సిబ్బంది, డిఆర్పీలు, ప్రజలు పాల్గొన్నారు.

# పాలన మారింది.. పద్ధతి మార్చుకోండి



**మొదటి పేజీ తరువాయి** సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, కార్పొరేటర్లు హాజరైయ్యారు. జరిగిన సమావేశంలో ఆయా డివిజన్ సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు సభలో మాట్లాడారు. పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైసిపి పాలనలో ఒంగోలు అభివృద్ధి కుంటుపడిందన్నారు. 2014 నుండి 2019 వరకు తమ హాయంలో జరిగిన అభివృద్దే నేటికి కనిపిస్తుందన్నారు. గత పాలనలో నిర్లక్ష్యంగా ఉన్న ఉద్యోగులు నేడు మారాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి మున్సిపల్, సచివాల ఉద్యోగుల చేతుల్లో ఉందన్నారు. బాధ్యతగా పనిచేస్తూ ఒంగోలు అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఉద్యోగులు జబాబిదారితంగా ఉండాలని సూచించారు. ప్రతీ డివిజన్‌పై సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 70 సచివాలయ ఉద్యోగులు డోర్ టు డోర్ తిరగాలని, సర్వే చేసి, ప్రజల సమస్యలను నోట్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిపై సమగ్ర అవగాహన కలిగి ఉన్నప్పుడే వారికి మనం చేయాల్సిన పనులపై అవగాహన ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెలాఖరు వరకు విస్తృతంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని సూచించారు. అదే విధంగా ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిన అవసరం ఉందన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాలన చేయాలి, పోతురాజు కాలువ ఆధునీకరణపై దృష్టి పెట్టాలన్నారు. ఒంగోలుకు శాశ్వత మంచి నీటి వసతి కల్పించాలని సూచించారు. పార్కులు అభివృద్ధి చేయాలి, ఒంగోలును సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గతంలో ఎలా ఉన్నారో నాకు అవసరం లేదు, ఇప్పుడు మీరు ఎలా పని చేస్తున్నారన్నదే నా ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌పై వీఆర్వోలకు పక్కా సమాచారం కలిగి ఉండాలని సూచించారు. అవినీతి దూరంగా ఉండాలి, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ విషయంలో ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ బుజ్జి, కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు శాండల్య, చింతపల్లి గోపి, రమణయ్య, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ కొన్ని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి సస్పెండ్ తప్పదని మలగా రమేష్ హెచ్చరించారు. ఒంగోలు పరిశీలకులు వినుకొండ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఆ దశగా ఉద్యోగులు పని చేయాలని అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ అధికార, సిబ్బంది, టిడిపి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# గోతుల్లేని రహదారులుగా మారుస్తాం



**మొదటి పేజీ తరువాయి** వ్యవసాయంపై ఆధారపడిన భూముల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు.గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సౌకర్య, సుఖమైన ప్రయాణం కోసం గుంతల రహిత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.826 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. నెల రోజుల్లో ప్రయాణికులకు ఇబ్బంది లేని రోడ్లను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా దీపం పథకం-2 ప్రారంభించామని, ఒకదాని వెంట మరొకటి హామీలన్నీ అమలు చేస్తామన్నారు. రహదారులపై సుఖ ప్రయాణం కోసం ప్రభుత్వం గుంతలు పూడ్చే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో రూ.3.24కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. యాజిలి-ఖాజీపాలెం రహదారిని రూ.39లక్షల నిధులతో మరమ్మతులు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య, ఆర్అండ్‌బి ఈఇ గీతారాణి, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో పి.గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.



# రుణాల మంజూరులో ఉదారతతో వ్యవహరించాలి

## – బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అల్పాదాయ వర్గాలకు, స్వయం సహాయక సంఘాలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారతతో వ్యహారించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి నిర్దేశిత లక్ష్యాల మేరకు లబ్దిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బ్యాంకర్ల విధిగా ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, నగదు రహిత లావాదేవీలుపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, గృహ ఆధారిత రంగాల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వారికి రుణ సౌకర్యం బ్యాంకర్లు సహకరించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్.పి ఎ.ఆర్. దామోదర్ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండేలా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బ్యాంకర్లకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్డిఎ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు వసుంధర, రవి కుమార్, వ్యవసాయ, పశు సంవర్ధక, జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, డా. బేబి రాణి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర రావు, ఎపిఎంఐపి పిడి రమణ, పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, జౌళి శాఖ ఎడి ఉదయ కుమార్ అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయులు మృతి టీడీపీకి తీరనిలోటు



బల్లికురవ, మేజర్‌న్యూస్: టిడిపి పార్టీ అంటే ధూళిపాళ్ల వీరాంజనేయులుకు ఎనలేని ప్రేమని, ఆయన మృతి టిడిపి పార్టీకి తీరనిలోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రెండు రోజుల క్రితం గుంటుపల్లి పంచాయతీ కొత్తపాలెం గ్రామానికి చెందిన వీరాంజనేయులు అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ వీరాంజనేయులు నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు తదితరులు ఉన్నారు.

# గ్రానైట్ సమస్యల పరిష్కారానికి కృషి



చీమకుర్తి,మేజర్‌న్యూస్: చీమకుర్తి ప్రాంత గ్రానైట్ యజమానుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. రామతీర్థం లోని వీటీసీ సెంటర్లో జరిగిన చీమకుర్తి ప్రాంత గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ తో కలిసి పాలిషింగ్ యూనిట్ల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వము, దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి, యువత ఉపాధి కల్పనకు పెద్దపీట వేసి పనిచేస్తుందని తెలిపారు. స్థానిక గ్రానైట్ యూనిట్ల ప్రాంతాల్లోని అంతర్గత రోడ్ల నిర్మాణానికి డిఎంఎఫ్ నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రానైట్ పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉపాధి కలుగు తుందని, ఉపాధి పెరిగే విధంగా కృషి చేస్తానన్నారు. గ్రానైట్ వ్యర్థాలు వేసుకోవడానికి స్థల సేకరణకు విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. చీమకుర్తి గ్రానైట్ పాలిసింగ్ యజమానుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్య మాట్లాడుతూ పాలి సింగ్ యూనిట్ల పరిశ్రమ సంక్షోభం ఎదుర్కొంటుందని ప్రభుత్వం చేయూత అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యూనిట్ల అంతర్గత రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, డీఎంఎఫ్ నిధులతో రోడ్ల అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పాలిష్ యూనిట్లకు రావలసిన సబ్సిడీలు ఇవ్వలేదని, ప్రభుత్వం సబ్సిడీలు వేయాలని కోరారు. యూనిట్ల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని కోరారు.

# వైభవంగా నాగేంద్ర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టమ వార్షికోత్సవ వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులో మంగళవారం శ్రీ నాగేంద్ర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో నాగుల చవితిలో భాగంగా వైభవంగా షష్టమ వార్షికోత్సవ వేడుకలు జరిగినవి. ఈ నాగుల చవితి వేడుకలు ఒక పండగ వాతావరణంలో జరిగినవి. ఆలయ అర్చకులు ఆదిమూలం శ్రీ సాయి శర్మ బృందం ఆధ్వర్యంలో స్వామి వార్లకు సుప్రభాత సేవ, వేద పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకాలు, సహస్ర నారార్చన, గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, నాగదేవత, నవగ్రహ హెూమంలు, పూర్ణాహుతి, మంత్ర పుష్పం, తదితర ప్రత్యేక పూజలు జరిగినవి. ప్రముఖ వాస్తు సిద్ధాంతి అయినాల నాగేశ్వరా చారి ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు సన్నమూరి సుబ్బనాచారి, ఎం.రాజేష్ గుప్తా, టి.శరత్ బాబు, బి.శ్రీనివాసరావు, వి.జే.ప్రభాకర్ రావు, కొండమ్మ, తదితరులు ప్రముఖ వాస్తు సిద్ధాంతి ఏ.నాగేశ్వరాచారి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, జడ్పిటిసి, మాజీ ఎంపీపీ దుంపా చెంచిరెడ్డి, రమణమ్మ దంపతులను తదితరులను సత్కరించి మెమొంటోల్లు అందజేశారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని నాగుల చవితి లో భాగంగా పుట్టలో పాలు పోసి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా 54 మంది దంపతులు హెూమ పూజలో కూర్చున్నారు.ఈ వేడుకలలో భాగంగా భారీ ఎత్తున వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వ హించారు. ఈ వేడుకల్లో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని. హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలను దేవాలయ అభివృద్ధి అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సన్నమూరి సుబ్బనాచారి, ఎం.రాజేష్ గుప్తా, బి.శ్రీనివాసరావు, టీ.శరత్ బాబు, వి.జ్వాలా ప్రభాకర్ రావు, కొండమ్మ, తదితరులు పర్యవేక్షించారు.

# ఓటు నమోదు చేసుకుని వైఎస్ఆర్సిపి అభ్యర్థిని గెలిపించండి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థి పూనూరు గౌతమ్ రెడ్డి నీ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి వికలాంగుల సంఘం అధ్యక్షుడు చల్లా రామయ్య. నేటితో ముగియనున్న ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొని ప్రతి ఒక్క పట్టభద్రులు, వికలాంగులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు. బాపట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య మాట్లాడుతూ బాపట్ల జిల్లా సాధకుడు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు నాగార్జున ఆదేశాల మేరకు జరగబోయే కృష్ణ- గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికలలో వికలాంగులు పట్టభద్రులు విద్యార్థులు బాపట్ల నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా నీటితో ముగియనున్న ఓటరు నమోదు ప్రక్రియ బాపట్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అలాగే ఈ కూటమి ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు హామీలను నెరవేర్చలేదని మన ప్రియ తమ మాజీ సీఎం జగనన్న ప్రజల తరపున పోరాటాలు చేస్తున్నారని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూనూరు గౌతం రెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రజలు ఆలోచించి భారీ మెజారిటీతో గెలిపించుకొని కూటమి ప్రభుత్వా అభ్యర్థిని ఓడించాలని చల్లా రామయ్య తెలియజేశారు. బాపట్ల జగనన్న సైనికులు ఆకురాతి విష్ణుమూర్తి, కత్తుల వెం కటేశ్వర్లు, భోగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పి బాబురావు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ తనిఖీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి కామేపల్లి గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం జిల్లా వైద్య శాఖ అధికారి సురేష్ బాబు ఆకస్మికంగా సందర్శించారు. తొలుత ఓపీలు కాన్పుల విభాగం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల రిజిస్టర్ లను రికార్డులను, ఆపరేషన్ థియేటర్లను, మందుల గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య ఆశ కార్య కర్తలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో వైరస్ జ్వరాలు సోకి ఉంటే వెంటనే వారి వద్ద నుంచి రక్తనమానాలను సేకరించాలన్నారు అయితే ఈపీహెచ్ఓ పరిధిలో ఎంతమందికి వైరస్ జ్వరాలు సోకి ఉన్నాయి వివరాలు ఏమైనా ఉన్నాయా అని వైద్యాధి. కారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు సోకి ఉన్నాయా అంటూ ఆరా తీశారు వైద్యాధికారులు సమయపాలన తప్పక పాటించి ఓపీల సంఖ్య పెంచేందుకు సహకరించాలన్నారు. ప్రజ లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై నమ్మకం కలిగించే విధంగా విధులు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఆయుబ్‌ను పరామర్శించిన తాండ్ర సాంబశివరావు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆయుబ్ ను చందోల్ గ్రామంలోని తన నివాసంలో కలిసి పరా మర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు షుభాని బేగ్(రేపల్లె డివిజన్ అధ్యక్షులు), బాపట్ల జిల్లా జాయింట్ సెక్రటరీ సుబ్బారావు(చెరుకుపల్లి అధ్య క్షులు), చందోల్ అధ్యక్షులు దావూద్, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, షేక్ కరిముల్లా, పి నాగేశ్వర రావు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా కతార్ దేశంలో ఉన్న బాపట్ల జిల్లా అసోసియేషన్ సెక్రటరీ షేక్ సుల్తాన్(నిజాంపట్నం అధ్యక్షులు) కూడా ఫోన్ ద్వారా ఆయుబ్ ను పరామర్శించి తన సానుభూతి నీ తెలియజేశారు. బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున నాయకులు వచ్చి పరామర్శించినందుకు జిల్లా గౌరవ అధ్యక్షులు సంతోషాన్ని వ్యక్తం చేసి అందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు.

# ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పవన్ వ్యాఖ్యలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడారని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది కానీ అధికారులే సరైన రీతిలో వ్యవస్థకు అనుకూలంగా పనిచేయడ లేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వానికి తగు సూచనలు చేశారని అన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో హెూం శాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించినట్లు తెలిపారు. అయితే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలను తప్పుపడుతూ కూటమి సర్కార్ లో లుక లుకలు అంటూ మాజీ మంత్రి ఆర్కే రోజా, అంబటి రాంబాబులు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాలకులు చేసిన అక్రమాలు, అన్యాయాలు, అరాచకాలు వారసత్వంగా వస్తున్నాయని మండిపడ్డారు. మాజీ మంత్రి రోజా, అంబటి రాంబాబులు జగన్మోహన్ రెడ్డికి రాజకీయ బానిసలుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై స్పందించకపోవడంతో అంబటి రాంబాబుని, రేపల్లెలోనూ, సత్తెనపల్లి లోను తిరస్కరించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న హ, అత్యాచారాలు నిరోధించడంలో హెూం శాఖ ఇంకా సమర్థవంతంగా పనిచేయాలని డిప్యూటీ సీఎం హెూదాలో పవన్ మాట్లాడారని తెలిపారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్ట్ షాపులు, ఇసుక తదితర వ్యాపారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచనలు చేస్తున్న వాటిని అరికట్టడంలో పోలీసు యంత్రాంగం వైఫల్యం చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గురు బ్రహ్మేశ్వర రావు నాయకులు సురేష్ దేవగిరి శంకర్ మలిశెట్టి సాయి పవన్ కళ్యాణ్ తోట వెంకటరావు దున్నా రాజశేఖర్, షేక్ అక్రమ్ పాల్గొన్నారు.





# పుట్టా వద్ద పోటెత్తిన భక్తులు

దర్శి, మేజర్‌న్యూస్: నాగుల చవితి పండుగ పర్వదినని భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు ఉపవాసాలు ఉండి తమ ఇష్ట దైవంకు పూజలు నిర్వహించారు. దర్శి లో వివిధ దేవాలయంలు వద్ద భక్తులు సందడితో నెలకొంది. కొత్త రెడ్డి పాలెం వద్ద గల పుట్ట వద్ద భక్తులు తాకిడి నెలకొంది. ఉదయం నుండే భక్తులు తో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు పుట్టలో పాలు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. నాగుల చవితి సందర్భంగా సలి బిండి, సజ్జ పూలు, పాలు పుట్ట వద్ద నైవేద్యం చెల్లించుకున్నారు.

**ముండ్లమూరులో పుట్ట వద్ద భక్తులు పూజలు**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నాగుల చవితి పండుగ సందర్భంగా మహిళలు విశేష పూజలు నిర్వహించారు. మహిళలు వేకువ జాము నుండే పుట్టలు వద్ద పూజలు నిర్వహించారు. ముండ్లమూరు శివాలయం వద్ద గల పుట్టలో పాలు పోసి మహిళలు పూజలు నిర్వహించారు. మహిళలు ఉపవాసం ఉండి పుట్ట వద్ద భారీగా పాల్గొని పూజలు నిర్వహించారు.

# ఇది ప్రజా ప్రభుత్వం:ఎమ్మెల్యే ఇంటూరి




## ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన బసిరెడ్డిపాలెం గ్రామస్తులు

## రాళ్లపాడు రైతులు ఆనందంగాఉండేలా కృషిచేస్తాను

గుడ్లూరు, మేజర్‌న్యూస్: ఇది ప్రజాప్రభుత్వమని ఆమేరకు ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని విశ్వసించి మహా కూటమికి భారీ మెజార్టీ మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని బసిరెడ్డిపాలెం గ్రామంలో గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోను, కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ఇంటూరి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడుకు మాత్రమే సాధ్యమని ప్రజల విశ్వసించి మహా కూటమికి భారీ మెజార్టీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపుదల శాశ్వత వికలాంగులకు 15000 రూపాయలు పెన్షన్లు, అన్నా క్యాంటీన్, నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, దీపం పథకం ద్వారా మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం వంటి ఎన్నో పథకాలను అమలు చేశారని తెలిపారు.

**రాళ్లపాడు రైతులు ఆనందంగా ఉంటేందుకు కృషిచేస్తా**

కందుకూరు నియోజకవర్గ ప్రజలు అతి తక్కువ కాలంలో తనపై ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించినందుకు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో తన గెలిపించుకున్న కార్యకర్తల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు ప్రాజెక్టు ద్వారా నీరు అందించి ఈ సీజన్లో రైతులు వరి పంటకు నీరు అందించి రైతులు సంతోషంగా ఉండేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, నరాల మాల కొండారెడ్డి, ఉమ్మనేని సుబ్బారావు, పువ్వాడి వేణుగోపాల్, చెన్నారెడ్డి మహేష్ మరియు గ్రామ తెలుగు యువత మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఆషా డేను పరిశీలించిన డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలి



కందుకూరు రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని మాచ వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరిగే ఆషా డే కార్యక్రమానికి జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీబి ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే ఖాదర్ వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ల్యాబ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వయోజన బిసి జి వాక్సినేషన్ అందరూ కచ్చితంగా మీకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని చెప్పారు. అలాగే ఎన్‌టిఇపి కార్యక్రమంలో భాగంగా అనుమానితులను గుర్తించి క్వాలిటీ గల్ల కళ్ళే సరైన పద్ధతిలో సేకరించి ల్యాబ్ పంపించి పాజిటివిటి రేటు పెంచాలని సూచించారు. అదేవిధంగా అన్ని ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలను నూరు శాతం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ డి జువేరియా బాను, సి హెచ్ ఓ వై. నీరజ, పి హెచ్ ఎన్ బి. వరలక్ష్మి , డి ఆర్ టి బి కోఆర్డినేటర్ ఇ.శ్రావణ్ కుమార్ , ఎస్ టి ఎస్ శ్రీమన్నారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్ కే.ఫరూక్, హెల్త్ సూపర్వైజర్లు యం. శ్రీనివాసరావు, ఎన్ వి సుశీల,సిహెచ్ వోలు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్లో తనిఖీ చేసిన సిఐ శ్రీనివాసరావు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌ను రెండవ పట్టణ సిఐ ఎం. శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం స్టేషన్‌ను పరిశీలించిన అనంతరం స్థానిక విలేకరులతో పలు అంశాలపై చర్చించారు. మండలంలో సీసీ కెమెరాలును ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పలు సీసీ కెమెరాలు ఉచితంగా ఇవ్వాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల నేరాలు నియంత్రించవచ్చని, నేరాలు జరిగితే సిసి కెమెరాలు ఫుటేజ్ ద్వారా వెంటనే నిందితులను పట్టుకోవచ్చని అన్నారు. ఏఏ ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేయొచ్చని ముందుగానే సర్వే చేశామన్నారు. కేసు విచారణ నిమిత్తం వచ్చినట్లు సమాచారం. కార్యక్రమంలో కొత్తపట్నం ఎస్సై వి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ అవినీతిపై విచారణ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్‌కి సుజన్ మాదిగ బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌గా పనిచేస్తున్న షేక్ ఖాజా మొహిద్దిన్ అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఫిర్యాదు చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి రూపంలో అవినీతిని వివరించారు. గత అక్టోబర్ నెల 11వ తేదీన పేర్న మిట్ట లిక్కర్ డిపో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, కోటి రూపాయలు లిక్కర్‌ను ఎక్సైజ్ కానిస్టేబుల్ రమణ చౌదరి సూత్రధారిగా ఎక్సైజ్ సూపరెండెంట్ ఆదేశాల మేరకు, ప్రభుత్వం నిర్వహించే షాపులకు తరలించి, ఆ అమ్మకాలపై లెక్కలు చూపకుండా తారుమారు చేసి, ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతోపాటుగా ఇటీవల జరిగిన ఆ శాఖలో బదిలీలలో ఐదేళ్లకు పైగా దీర్ఘకాలంగా ఒకే స్థానంలో చేస్తున్న హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ రైటర్ లాంటి ఎక్సైజ్ పోలీసులను, కొంతమందిని బదిలీ చేయకుండా ఉండేందుకు, పెద్ద స్థాయిలో ముడుపులు తీసుకున్నట్లు ఆరోపించారు. ఆ శాఖలో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ అన్సారియా విచారణ చేపడతానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలాజీ మాదిగ, నారాయణ మాదిగ, జేమ్స్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 7న విద్యుత్ శాఖ ఏస్.ఇ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

## - డిసీసీ అధ్యక్షులు షేక్ సైదా పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సర్దుబాటు చార్జీల పేరుతో దాదాపు 6 వేల కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ వినియోగదారులపై భారం మోపడం ఎన్డీఏ కూటమి దగా కోరుతున్నానికి నిదర్శనమని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు పిసిసి చీఫ్ వై.ఎస్.షర్మిల రెడ్డి ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల ఏడో తేదీ ఒంగోలు నగరంలోని ఎలక్ట్రికల్ ఎస్సీ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన కార్యక్రమానికి జిల్లా నలుమూల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సైదా కోరారు.

# కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన గంట రంగారావు ఇటీవల మృతి చెందగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మిన్ని కళ్ళు గ్రామానికి చెందిన ముప్పాళ్ళ అరుణ ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు ఆయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.







నాగులచవితి పండుగ సందర్భంగా ఒంగోలులోని రంగారాయుడు చెరువు వద్ద ఉన్న నాగులుపుట్టకు అత్యధిక సంఖ్యలో పూజలు నిర్వహించిన భక్తులు

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి వెళ్ళాలి: ఎస్సై తిరుపతిరావు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలకు దూరంగా ఉండి మంచి నడవడికతో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని నిజాంపట్నం ఎస్సై కి. తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు నేరాలపై అవగాహన కలిగించేలా చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కలిగేలా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుని పరమార్శించిన మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మైనారిటీ ప్రముఖులు రుసుం అహమ్మద్ ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిన కనిగిరి మాజీశాసనసభ్యులు కదిరిబాబురావు మంగళవారం కోవిలంపాడులోని అహ్మద్ నివాస గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో కదిరిబాబురావు వెంట కెబిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కె.వి ప్రకాశరా వు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసా రథి,డీన్ డాక్టర్ పి.వి రన్న గౌడ్,నాయకులు మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి,నున్నానారాయణ,స్థానికులు పలువురు ఉన్నారు.

## రసూల్ రెడ్డికి నివాళులర్పించిన మాజీఎమ్మెల్యే కదిరి



సిఎస్ పురం, మేజరన్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికిచెందిన సింగిల్ విండో మాజీఅధ్యక్షుడు గోను రసూల్ రెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కనిగిరి మాజీశాసనస భ్యులు కదిరిబాబురావు మంగళవారం కోవిలంపాడులో రసూల్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.ఈకార్యక్రమంలో కదిరిబాబురావు, వ్యవసాయ విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశ్ రావు,సెక్రటరీ, కర స్పాండెంట్ కదిరిపార్థసారథి, నాయకులు షేక్ బుజ్జి (సర్పంచ్),దుగ్గిరెడ్డిజయరెడ్డి,మునగల నారాయణరెడ్డి, కాశిరెడ్డి, పలువురు నాయకులు, స్థానికులు ఉన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



జరుగుమల్లి, మేజరన్యూస్: మండల పరిధిలోని నాగుల చవితి పండుగ సందర్భంగా ఈ వేడుకలు గ్రామాల్లో ఉన్న పాము పుట్ట వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి పుట్టక పాలు పోసి నాగేంద్రకి మొక్కులు చెల్లించారు మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో హైవే సమీ పంలో ఉన్న రాజరాజేశ్వరి ఆలయం సమీపంలో ఉన్న నాగేంద్రునికి పొట్టల పాలు పోసి పుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పద్ధతిని ఉపయోగించుకోవాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోనితుమ్మలచెరువు మరియు ఉమారెడ్డిపల్లె గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ నందు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పద్ధతిని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రకాశం జిల్లా లో శనగ, మినుము, వరి, జొన్న, మొక్క జొన్న మరియు ఎండు మిరప పంటలకు పంటల బీమా పథకం కింద వర్తిస్తుందని, పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ మీ-సేవ, సెంటర్, బ్యాంక్‌లు మొదలైన చోట పంట భీమా చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం వరిలో ఆకుచెట్టు పురుగును గమనించి, దీని ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ను ఎకరాకు 100 గ్రాములు చొప్పున లేదా ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరంట్రానిప్రోల్ 18.5% (కోరాజన్) ఎకరాకు 60 మీలీ చొప్పున పిచికారీ చేసుకొని నివారించుకొనవచ్చును. అలానే అలసంద మరియు మినుము మొదలైన పంటలలో వచ్చు చీడపీడలు మరియు వాటి నివారణ చర్యలు గురించి రైతులకు తెలిపారు.వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పశుగణనకు గ్రామ రైతులు సహకరించాలని ఇందులో భాగంగా ఎద్దులు, ఆవులు, గొర్రెలు,మేకలు,కోళ్లు, గాడిదలు ఇతరత్రా పశువుల యొక్క వివరాలు నమోదు చేస్తారన్నారు. అలానే గ్రామాలలో ఉన్న తెల్ల పశువులన్నింటికీ ముద్ద చర్మ వ్యాధికి సంబంధించిన టీకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి పాడి రైతు ఎద్దులు, ఆవులకు లంపిస్కిన్ వ్యాక్సిన్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్, దేవేంద్ర (గ్రామ సహాయక సిబ్బంది) మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లిలో వ్యవసాయ కార్యాలయంలో ఆత్మ ప్రకాశం వారి ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు ఆరు రోజులు వృత్తి నైపుణ్యా శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ డి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు ఆరవ రోజున ముగింపుతో కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం కు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ ఒంగోలు ఎస్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బాగా ఉపయోగకరంగా ఉన్నదని రైతులు అభిప్రాయం ద్వారా గమనించడం అయినది అందరూ ఈ అవకాశం చక్కగా వినియోగించుకుని పురుగుమందు రహిత ఆహార ఉత్పత్తులను పండించాలని ఆయన శిక్షణలో పాల్గొన్న గ్రామీణ యువతకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిం దన్నారు. అనంతరం శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్లు పంపిణీ ప్రకృతి వ్యవసాయం నందు వాడే కషాయాల గురించి కలదీపకలను అందజేశారు ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం సమన్వయకర్త ఎన్ రామ్మోహన్రావు డిఆర్‌సిఏడిఏ వెంకటరావు సింగరాయకొండ ఏడిఏ నిర్మల కుమారి డిఆర్సి విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# చంద్రుపాడు, పల్లమల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలంలో చంద్రపాడు మరియు పల్లామల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరి పినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి. భాస్కర్ తెలిపారు. మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతప్రతి మంగళ , బుధవారాల లో రోజూ కు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. వీరు మాట్లడుతూ , పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు ,కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని చూసించారు. వరి మరియు కంది పంటలను పరిశీలించి పురుగులు మరియు తెగుళ్ల పాటించ వలిసిన నివారణ పద్దతులు గురించి వివరించారు. పొగాకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ మరియు మినుము సాగు చేసుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

# నాగర్పమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు



శీలంవారిపల్లె, మేజరన్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలోని నాగార్పమ్మ దేవస్థానంలో నాగులచవితి పండుగ సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా నాగార్పమ్మ ఇతర దేవతా మూర్తులకు అర్చకుల అధ్వర్యంలో పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు రకరకాల పూలమాలలతో విశేషాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనం తరం నైవేద్యాలు సమర్పించి కర్పూరహారతులు ఇచ్చారు. ఈసందర్భంగా గ్రామంసహా పరిసర గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామానికి సమీ పంలో గల నాగార్పమ్మపుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకు న్నారు. అనంతరం భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపి చంద్ ప్రకాష్ మంగళవారం తెలిపారు. పి.ప్రవీణ్, సి.హెచ్. నాగేంద్ర, కె.యోగేంద్ర, యు.చందు, కె.శ్రీకాంత్, కె.హేమంత్ ఎంపికయ్యారు. ఈనెల 9,10,11 తేదీల్లో విజయవాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## 8న ఉచిత వైద్య శిబిరం

దర్శి, మేజర్‌న్యూస్: సేవా భారతి, దర్శి ఆధ్వర్యంలో ఈ నెల 8న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు యేరువా నారాయణ రెడ్డి తెలిపారు. కురిచేడు రోడ్‌లో పోస్ట్ ఆఫీస్ బజార్లో కోటా హనుమంతరావు (అభిరామ్) కళ్యాణ మండపం నందు సిద్ధి ఆయుర్వే ద ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వెన్నెముక నొప్పి, మోకాళ్ళ నొప్పి, భుజాల నొప్పులు, కీళ్ల నొప్పులు, పాత నొప్పులు, పక్షవాతంలకు ఆక్యు ప్రెషర్ (నాడీ వ్యవస్థ) నిపుణ లచే సిద్ధ ఆయుర్వేద చికిత్స ద్వారా నయం చేయబ డును అని తెలిపారు.వివరములకి దరిశి ఆర్ఎస్ఎస్, 79893 97558,9492125401 సంప్రదించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో పుట్టవద్ద నాగదేవతల విగ్రహాలవద్ద దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలుచేసి నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు తీచుకున్నారు. అదేవిధంగా మండలంలోని పలుగ్రామాలలో భక్తులు సమీపంలోని పుట్టలవద్దకు వెళ్లి పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలుచేసి నైవేద్యాలు సమర్పించారు. ఈసందర్భంగా గ్రామాలలో ఉదయం నుండి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగులచవితిని జరుపుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొన్నది.

## పేకాట శిబిరం పై దాడులు



కంభం, మేజర్‌న్యూస్: కంభం మండలం పెద్ద నల్లకాలువ గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5,540/-రూ నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకొన్నునట్లు ఎస్ఐ వై.నాగరాజు తెలిపారు. బెల్ట్ షాప్ ద్వారా మద్యం అమ్మిన, పేకాట ఆడిన, నిర్వహించిన అదే విధంగా కోడి పందేలు నిర్వహించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. మండలంలోని బొప్పూడివారి పాలెంలో బెల్ట్ షాప్‌పై రైడ్ చేసి వల్లపునేని క్రిష్ణమూర్తి అనే అతనని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 42 క్వార్టర్ బాటిల్స్, 2 ఫుల్ బాటిల్స్‌ను స్వాధీన చేసుకున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు వస్తే సమాచారం తెలియచేయాలనీ ప్రజలను ఎస్ఐ కోరారు.

## వరిలో ఉల్లికోడు నివారణ చర్యలు చేపట్టాలి

### పేరాయ పాలెం, మోదేపల్లి గ్రామాలలో "పొలం పిలుస్తోంది"



అద్దంకి మేజర్‌న్యూస్: వరిలో ఉల్లికోడు నివారణ కొరకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. పేరాయ పాలెం మరియు మోదేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వరి పంటను పరిశీలించి ఉల్లి కోడు ను గమనించారు. ఉల్లికోడు లక్షణాలు ఉల్లి కాడ వల్లేనని, పొడవాటి గొట్టం లా మారి బయటకు వస్తుందనీ అన్నారు. కంకి వేయదనీ దీని నివారణ కొరకు నారుమడిలో కార్బో ఫ్యూరాన్ 3 జి గుళికలు వేసుకోవాలని, పైరు పిలక దశలో కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రా ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు పంటలకు భీమా చేయించుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు, తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. కూరగాయలు సాగు చేసిన రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గారావు, భీమని శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రటరీ అనిల్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో నాసా కిట్లు పంపిణీ



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరులోని కోటారెడ్డి నగర్ లో వున్నా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులుకు నాసా కిట్లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియా నాసా కో-ఆర్డినేటర్ వెంకటరమణ, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ మీరా షరీఫ్ షేక్ మాట్లాడుతూ నాసా ప్రయోగాలు ప్రాధాన్యాన్ని విద్యార్థులుకు వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ అనీల్, పాఠశాల ప్రిన్సిపాల్ బి సురేష్, ఎకడమిక్ కో-ఆర్డినేటర్ జి శ్రీనివాసరావు, డీన్ జి బ్రాహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ టి శివయ్య, నాసా ప్రోగ్రాం ఇంచార్జ్ సిహెచ్.సుధీర్ పాఠశాల ఉపాధ్యాయ-ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## కంది పంట పరిశీలన

పామూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో మెట్ట ప్రాంతాలలో రైతులు సాగు చేసిన కంది పంటను వ్యవసాయాధికారి కె. రాధ పరిశీలించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. పంటల దిగుబడిలో రైతులు తీసుకోవలసిన సూచనలు వివరించారు. ఈ సందర్భంగా ఏఓ రాధ మాట్లాడుతూ కంది పంట మొగ్గ దశలో ఉందని మొగ్గ దశలో ఉన్న సమయంలో కంది పంటకు పలు రకాల కీటకాలు ఆశించే అవకాశం ఉందన్నారు. నివారణకు క్లోరోపైరిపాస్ 50 ఈసీ, వేపనూనె పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రమేష్, రైతులు ఏలూరి నరసింహారావు, చుంచు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ రహిత కనిగిరిగా తీర్చిదిద్దాలి:మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: డెంగ్యూ రహిత సమాజంగా తీర్చి దిద్దుటే ముఖ్య లక్ష్యమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీ,సాయి నగర్ ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ మరియు ఆరోగ్య సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలోని పరిసరాల పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ పని చేయాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే డెంగ్యూ లాంటి వ్యాధులు నుండి విముక్తి పొంది ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని చైర్మన్ తెలిపారు. ఆరోగ్య సిబ్బంది సక్రమంగా పనిచేయడం వల్లనే పట్టణంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉన్నాయని వైద్య సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మరియు మున్సిపల్ సిబ్బంది వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు దూళిపాళ్ళ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలి

### ప్రజా సమస్యలపై 18న సచివాలయాల ఎదుట ధర్నాలను జయప్రదం చేయాలి

### మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య




ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యుత్ భారాలు ప్రజలపై మోపకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు గడవక ముందే రూ. 6.72 వేల కోట్లు విద్యుత్ బాలల 30 ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమైందన్నారు. అంతేకాకుండా 2022-23,2023- 24 సంవత్సరాల కు సంబంధించి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. 17వేల కోట్లు భాగాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోరుకుం టున్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన విద్యుత్ బాధలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన టిడిపి,అధికారంలోకి వచ్చాక వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, గృహ వినియోగానికి, వాణిక్య విద్యుత్ అవసరాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు వేగవంతం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ప్రజల పాలిట ఉరితాళ్ళు అన్న టిడిపి నేడు ఆ నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకు పోతుందో చెప్పాలని ధ్వజమెత్తారు. ఒంగోలు రిమ్స్‌లో మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల వసతులు కల్పించాలని, మార్కాపురం రిమ్స్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, అందే నాసరయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.బి.పి.ఎం.జె.ఎ.వై పథకం వృద్దులకు వరం



కనిగిరి, మేజర్‌న్యూస్:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించబడుతున్న ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం గురించి మంగళవారం ఆర్.టి.సి రిటైర్ ఉద్యోగుల కార్యాలయంలో గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు వృద్ధులకు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఆదాయంతో సంబంధం లేకుండా 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వృద్ధులందరికీ ఐదు లక్షలు ఆరోగ్య బీమా కవరేజీని లభిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద, వృద్ధులలో సంభవించే అనేక ప్రధాన, ముఖ్యమైన వ్యాధులకు ఉచితంగా చికిత్స అందించనున్నారని చెప్పారు. ఇందులో క్యాన్సర్ వంటి ప్రధాన వ్యాధులతో పాటు గుండె జబ్బులు, కిడ్నీ జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాటరాక్ట్ వంటి వ్యాధులు కూడా కవర్ అవుతాయని అన్నారు. ఇంట్లో వృద్ధులకు ఆయుష్మాన్ వయ వందన కార్డ్ ఉంటే కుటుంబ ఖర్చులు తగ్గుతాయని అలాగే ఆందోళనలు కూడా తగ్గుతాయని 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వృద్ధులు ప్రతి ఒక్కరూ మీసేవ, సచివాలయం లో ఆధార్ కార్డుతో నమోదు చేసుకొని ఈ కార్డును పొందవచ్చునని తెలిపారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఆర్.టి.సి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రైతులు పంట సాగు విషయాల్లో వ్యవసాయ శాఖ అధికారులు సూచనలను పాటించి అధిక దిగుబడును సాధించేందుకు ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. మంగళవారం నాడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయిన మినుము, శనగ పంటలు సాగు చేయు విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ బాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీ సీజన్లో పొగాకు సాగు విస్తీర్ణం ఎక్కువ ఎకరాల్లో వేయుటకు రైతులు సిద్ధముగా ఉన్నారని, రైతులు ముఖ్యంగా పొగాకు కొనుగోలు సమయంలో ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, మినుము పంటలు సాగు చేయవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డవరం గ్రామం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ స్పందన, గడియపూడి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శిరీష, పొగాకు సాగు చేసే రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగుల చవితి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీశిరిడి సాయి బాబా దేవస్థానంలో నాగుల చవితి సందర్భంగా భక్తులు తెల్లవారుజామున నాగేంద్ర స్వామి వారికి కార్తీకదీపం వెలిగించి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి నాగభూషణ పంచామృత రుద్రాభిషేక కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి మణికంఠ స్వామి తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసిరామశాస్త్రి, ఈర్ల గురవయ్య, ఏసి చెంచులు, మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎస్‌ఎహ్‌జి ప్రొఫైలింగ్‌యాప్‌పై వర్క్‌షాప్ నిర్వహణ



కందుకూరు, మేజర్‌న్యూస్: మెప్మా డైరెక్టర్ ఆదేశాల మేరకు మెప్మా పిడి డాక్టర్ డి రవీంద్ర ఆధ్వర్యంలో కందుకూరు మున్సిపాలిటీ నందు ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్‌నకు సంబంధించిన వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. ఈ యొక్క వర్క్ షాప్ నకు ప్రాజెక్ట్ డైరెక్టర్, కమిషనర్ అనూష, ఐ బి అంకయ్య హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశములైన గ్రూప్ యొక్క పారదర్శకత డూప్లికేట్ గ్రూపులు ఇతర అవకతవకలు జరగకుండా ఉండుటకు ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర అందరికీ వివరించారు. ఈ వర్క్ షాపునకు మెప్మా సీఎంఎం సంపత్ కుమార్, సిఓలు మాధవిలత, సురత్న, డీఈవో శ్రవణ్ కుమార్, ఆర్పీలు పాల్గొనటం జరిగినది

## పది పరీక్షలలో ప్రథమ స్థానం సంపాదించాలి

మేజర్‌న్యూస్: రానున్న 2025లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మండలంలో ప్రథమ స్థానం సంపాదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ, కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డును తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గత సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలు గురించి అడిగి తెలుసుకుని నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినందుకు ప్రధానోపాధ్యాయురాలు ఎన్ వి సుధారాణిని, ఉపాధ్యాయులను అభినందించారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా నిర్వహిస్తున్నందుకు పాఠశాల సిబ్బందిని అభినందించి విద్యార్థుల పట్ల, వారు తీసుకునే ఆహారం పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని తెలిపారు. పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని చక్కగా చదివించి రానున్న సంవత్సరములో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానం సంపాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సామ సుబ్బారావు, ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి మర్రిబోయిన శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మలతో ఎమ్మెల్యే ముత్తుముల భేటీ



గిద్దలూరు మేజర్‌న్యూస్: సెక్రటరియేట్‌లోని మినిస్టర్స్ ఛాంబర్ లో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామనాయుడు ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో సాగునీరు లేక రైతాంగం వర్షాల పైనే ఆధారపడుతూ ఇబ్బందులు పడుచున్నారని, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయిన వెంటనే నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు వెలుగొండ జలాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కంభం చెరువును అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, చెరువుల పూడికతీతలకు నిధులు మంజూరు చేయాలని, గిద్దలూరు పట్టణంలో ప్రధాన సమస్య అయిన సగిలేరు వాగు పూడికతీత, మరమ్మత్తులు మరియు నియోజకవర్గంలో శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి కృషి చేయాలని వారికీ విన్నపించారు. వారితో పాటు వై.పాలెం ఇంచార్జ్ గూడూరి ఏరిక్సన్ బాబు ఉన్నారు.





# గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం

### చేజర్లలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్డీయే ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేసినట్లు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం ఒంగోలు మండల పరిధిలోని చేజర్ల గ్రామంలో పలుఅభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. రైతు భరోసా కేంద్రం, పానకలపాలెం గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవన్‌ను ప్రారంభించారు. అదే విధంగా ఒంగోలు మండలం చేజర్ల గ్రామ పంచాయితీలో పానకాలపాలెం చేజర్ల వరకు రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరం చేసినట్లు తెలియజేశారు. నాణ్యతతో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



ఐక్యంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గ్రామ టిడిపి నాయకులు, సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం మార్గం చూపాలి



### 'మీకోసం' అర్జీలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తమ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు సహేతుకంగా పరిష్కారం అయ్యేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత డివిజన్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలదే అని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఒంగోలు డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో స్థానిక ప్రకాశం జిల్లాలోని గ్రీవెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అర్జీలను క్షేత్రస్థాయి అధికారులు పరిష్కరిస్తున్న తీరును ఆయా డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. 'మీకోసం' అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆడిట్ కూడా జరుగుతున్నట్లు చెప్పారు. రెవెన్యూ సమస్యలపై వస్తున్న అర్జీలు తగ్గుముఖం పట్టాయని, వచ్చిన ప్రతి అర్జీని సహేతుకంగా, సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. 'మీకోసం' అర్జీలను పరిష్కరిస్తున్న తీరును రాష్ట్రస్థాయి నుంచి ప్రభుత్వం కూడా పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ దృష్ట్యా క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును ఆయా డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఒక గంట పాటు 'మీకోసం' అర్జీలపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కార గడువు చివరి తేదీ వరకు వేచి చూడకుండా సాధ్యమైనంత వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఉన్నందున నీటి వనరులు కబ్జాకు గురికాకుండా చూడాలనీ ఆయన స్పష్టం చేశారు. డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, డీ.ఎస్.వో.పద్మశ్రీ, ఆర్.డి.ఓ లక్ష్మి ప్రసన్న, తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దారులు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసి ల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



## నూతన డిఆర్వో ఓబులేసును కలిసిన ఈదర బాను బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఒంగోలు నూతనంగా భాద్యతలు చేపట్టిన జిల్లా రెవిన్యూ అధికారి ఓబులేసుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయ భాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి సహాయం చెయ్యాలని ఈసందర్బంగా వారిని కోరారు. డిఆర్వోను కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయ భాను, ప్రకాశం జిల్లా అధ్యక్షులు జూపల్లి, రాజు, గోగులమూడి రాము, క్రాంతికుమార్, కోమటిగుంట్ల రామ, కొలకలూరి అభిషేకం, యన్.సుఖేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 20లక్షల ఉద్యోగ కల్పన లక్ష్యం: జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి

బాపట్ల మేజర్‌న్యూస్: ప్రజల తలసరి ఆదాయం రూ.నాలుగు లక్షలకు పెంచడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పనిచేస్తుందని జిల్లా ఇంఛార్జి మంత్రి గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బాపట్లకు తొలిసారిగా వచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి పార్థసారథి మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారని జిల్లా ఇంఛార్జి మంత్రి అన్నారు. రూ.10.50 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న ఏపీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సఫలీకృతులవుతారని చెప్పారు. దశాబ్దాల కాలం పోరాటాలతో నిర్మించిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే తాగు, సాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. పారిశ్రామిక రంగానికి అవసరాలు తీరుతాయన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో చేపట్టిన రాజధాని అమరావతి నిర్మాణం నిలిచిపోయిందన్నారు. పునఃనిర్మాణానికి



బ్యాంకులన్నీ ముందుకు వస్తున్నాయన్నారు. అమరావతి అభివృద్ధితోనే సాఫ్ట్‌వేర్ సంస్థలు రాష్ట్రంలోకి వస్తాయన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలబెట్టేందుకు సీఎం కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్ర అన్ని రంగాలలో అభివృద్ధిలోకి వెళ్లేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని వర్ణించారు.అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులు బాపట్ల జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని ఇంఛార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు బాపట్లను అభివృద్ధి చేస్తామన్నారు. తీర ప్రాంతాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్లలో సాగునీటి కాల్వల మరమ్మత్తులు చేస్తామన్నారు. సకాలంలో టెండర్లు పిలిచి పనులు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. జాబ్ కార్డులు ఉన్న వారందరికీ కనీసం వంద రోజులు పనులు ఉపాధి హామీ పథకం కింద చూపించ లేక పోయినట్లు గుర్తించామన్నారు. కార్డుదారులందరికీ పని కల్పించాలని పలు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ గృహాల నిర్మాణ పథకానికి రూ.800 కోట్ల బకాయిలపై నివేదికలు సేకరిస్తున్నామన్నారు. జర్నలిస్టుల పిల్లల ఫీజులలో 50% రాయితీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జర్నలిస్టులకు గృహాలు మంజూరు, అవసరమైతే ఇల్లు నిర్మించేందుకు సీఎం కృషి చేస్తున్నారని వివరించారు.

ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది



కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండల కేంద్రం పరిధిలోని పొట్లపాడు, గంగ దొనకొండ గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్యక్రమం ను కురిచేడు మండల వ్యవసాయాధికారి, మధు బాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతులు పొలాలు పరిశీలించి,తదుపరి గ్రామ సభ ను నిర్వహించి రైతుల పంటలలో పరిశీలించిన పురుగులు, తెగుళ్ల నివారణకు సంబందించిన సమాచారం ను రైతులకు తెలియచేసే యడం జరిగింది.మండల వ్యవసాయధికారి, కురిచేడు వారు మాట్లాడుతూ, ప్రస్తుతం కంది, ప్రత్తి, పొగాకు మరియు మిరప పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు సస్య రక్షణ చర్యలను గ్రామ రైతులకు తెలియచేయటం జరిగింది. అలాగే ప్రస్తుతం వ్యవసాయ శాఖ లో అమలు అవుతున్న పథకాలు వాటి ప్రయోజ నాలు గురించి రైతులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుందికార్యక్రమం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల. మండలంలోని నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామ లలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామం లో సాగు చేసిన మినుము, మిరప, జొన్న పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. అలాగే పి .ఎం. ఎఫ్. బి. వై పథకం కింద శనగ, మినుము, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు పంటల భీమా పథకం రబీ 2024 కింద రైతులు ప్రీమియం ను చెల్లిం చాలని తెలిపారు. ప్రీమియం చెల్లించడానికి 15.12.2024 ఆఖరు తేది. కావున రైతులందరు తప్పని సరిగా ఈ పథకం ఉపయోగించు కోవా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ. ఈ. ఓ. చైతన్య కుమార్, ఏ.పీ. సీ. ఎన్. ఎఫ్.సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



దొనకొండ, మేజర్‌న్యూస్: నిబంధనలో అతిక్రమించి ఆటోలు నడిపితే కఠిన చర్యలు తప్పవని త్రిపురాంతకం సిఐ అస్సాన్ హెచ్చరించారు. దొనకొండ రైల్వే స్టేషన్ ప్రాంగణం నందు మంగళవారం త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.అస్సాన్, ఎస్సై కే.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఓవర్ లోడ్ ఎక్కించుకోవడం వలన ప్రమాదాలకు గురవుతారని తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని తెలియ పరిచారు. డ్రైవర్లంతా యూనిఫామ్ తప్పక ధరించాలని వాహనానికి సంబంధించిన పత్రాలను డ్రైవింగ్ లైసెన్సులు దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను అపహరించిన దుండగులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామానికి చెందిన పత్తిపాటి నరసింహారావు చెందిన ఏపీ 40సిఎం2677 గల నెంబర్ గల ట్రాక్టర్‌ను కామేపల్లిలో ఆదివారం రాత్రి అపహరించినట్టు యాజమాని పత్తిపాటి నరసింహారావు సోమవారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సదరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరుగుమల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం మేజర్ పంచాయితీ లో సుమారు 20వేలపై చిలుకు కలిగిన పంచాయితీ ప్రజలు వేరే ప్రాంతాలకు ప్రయాణం చేసేందుకు తిప్పలు తప్పడం లేదు. వివరాల్లోకి వెళితే తీర ప్రాంతమైన నిజాంపట్నం నుండి ప్రతినిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణం చేసేందుకు బస్సులు, ఆటోలు, అందుబాటులో ఉండవు పోనీ బస్సులు వచ్చేవరకు చేదాత రుదామంటే వచ్చిన ప్రయాణికులు పిల్లలు, వృద్ధులతో ఎండకి వానకి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ నిలువ కాళ్ళ మీద బస్సు వచ్చే వరకు నిలబడి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గత 14 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మంత్రి మోపిదేవి వెంకటరమణారావు హయంలో వన్ పిక్ నిధులతో బస్ షెల్టర్ ని నిర్మించి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఆ భవనానికి అన్ని వసతులు లేక నీరు ఉపయోగంగా మారి పశువులు కట్టేసుకునే సావిడిగా మారి అందులో పశువులను కట్టేస్తున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారినా బస్సు షెల్టర్ మీద లేక ప్రయాణికుల సౌకర్యార్థం కోసం కానీ పాలకులు అధికారులు దృష్టి పెట్టలేదు. ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం పాలకులు అధికారులు స్పందించి తీర ప్రాంతమైన నిజాంపట్నం ప్రజలకు రవాణా నిమిత్తం సరిపడ బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికుల కోసం వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## చింతలపాలెంలో 'పొలం పిలుస్తుంది'




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అనుబంధ శాఖల ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని వావిలేటిపాడు చింతల పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంకు సింగరాయకొండ ఏడిఏ నిర్మల కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళ బుధ వారాల్లో మండలంలోని గ్రామాలలో పొలం పిలు స్తుంది కార్యక్రమం చేపడుతున్నట్టు తోలుతా పంట పొలా లను సందర్శించి అక్కడికక్కడే శాస్త్రీయ సాంకేతిక సలహా లు, సూచనలు రైతులకు చెప్పి వారిని చైతన్య పరచడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. రైతులు విచక్షణ రహితంగా వాడే రసాయనిక ఎరువులు వినియో గాన్ని తగ్గించుకొని సిఫారసు మేరకు మాత్రమే మిరులను వాడు కోవాలని అప్పుడే రైతులకు సాగు ఖర్చు తగ్గి నికర ఆదా యం పెరుగుతుందని మరోసారి గుర్తు చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి డి.ఇవాన్ రెడ్డి మాట్లాడుతూ మా మిడి తోటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు రైతు లకు భూసార పరీక్షలు ఫలితాలు పత్రాలను పంపిణీ చేయ డం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో పశు వైద్యాధికారి శ్రావణి, విస్తీర్ణ అధికారిణి శ్రీలే ఖ, జహీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్ పాల్గొన్నారు.

# పంటల తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు పంటపొలాల్లో తెగుళ్ల నివారణకు పంటల సస్యరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకుని వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మండలంలోని డిజిపేట, ఏ.కొత్తపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని వరి,మినుము,కంది తదితర పంటలను వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి విత్తనశుద్ధి గురించి తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు పంటల్లో అధికదిగుబడి పొందడానికి చేయవలసిన చర్యలు గురించి వివరించి సకాలంలో తెగుళ్లను గుర్తించి మందు పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం ఈపంట నమోదు పత్రాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి సంపత్ కుమార్, ఏ.కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, మండల ఏఇఓ శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బ్రాందీ షాప్ ఏర్పాటును ఆపాలి

కొండేపి, మేజర్‌న్యూస్: నిత్యం జనసంచారంతో ఉంటే ఉచిత త్రాగు నీటి ప్లాంట్ సమీపంలో బ్రాందీషాపు ఏర్పాటును ఆపి వేయించాలని గ్రామస్థులు కొండపికి వచ్చిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని మంగళవారం కలిసి ఆయనకు విన్నవిం చారు కొండపిలోని పాదిలి రోడ్డులోని గుడిపల్లి చందు కళ్యాణ మండపం దాని పక్కనే ఉచిత త్రాగు నీటి ప్లాంట్ మరోక పక్క చాణక్య కళాశాల ఉండగా వాటికి అతి సమీపంలో ఇటీ వల టెండర్లు బ్రాందీషాపు పొందిన యజమానులు బ్రాందీషాపును ఏర్పాటు చేయడానికి సన్నాహాలు ప్రారంభించారు. నిత్యం జనంతో రద్దీగా ఉండు వాటర్ ప్లాంట్ వద్ద బ్రాందీషాపు ఏర్పాటు చేయడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నాయని వారు మంత్రికి విన్నవించారు. చాణక్య కళాశాలకు నిత్యం విద్యార్థులు వస్తుంటారని వారికి సైతం ఇబ్బంది జరిగే అవకాశాలు ఉన్నాయని వారు మంత్రికి తెలిపారు. ఇటువంటి ప్రాంతాలలో మద్యం షాపును ఏర్పాటు చేయవద్దని మంత్రిని కోరగా మంత్రి ఆయా షాపు యజమానులన పలిపించి మరొక చోటకు మార్చాలని సూచించినట్లు గ్రామస్థులు తెలిపారు.

## కామేపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా బాల శివకుమార్



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంకు మేనేజర్గా వి.బాల శివకుమార్ సోమవారం బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజరు ఒంగోలుకు బదిలీ చేశారు. అయితే గత వారం రోజుల కిందట సూర్య దినపత్రికలో బ్యాంకు మేనేజర్ కు రైతుల మధ్య వాగి వాదం జరిగింది అనే శీర్షిక వెలు వడటంతో అధికారులు స్పందించి బ్యాంకు మేనేజర్లను మార్పిడి చేసినట్టు వినికిడి.

## వీరేపల్లి, ఆర్.ఎస్.కెలో పొలం పిలుస్తుంది



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి, ఆర్.ఎస్.కెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ పిఎం కిసాన్‌లో రైతుల సమస్యలను పరిశీలించారు. రైతులకు వ్యవసాయ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ పథకాలను మామిడి రైతులకు ఉద్యానశాఖాధికారి జ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు, తాతిరెడ్డి పల్లె ఫీడర్లలో విద్యుత్ మరమ్మత్తులు చేయు చున్నందున ఈ నెల 6వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు స్థానిక ఎఇ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భం గా ఆయన తెలియజేస్తూ కొమరోలు, గోపానిపల్లి, తాతిరెడ్డిపల్లి, పురుషోత్తం పల్లి, సర్వేరెడ్డిపల్లి, బొంతపల్లి గ్రామాలలో విద్యుత్తు లైను మరమ్మత్తులు చేయాల్సి ఉన్నందున, సరఫరా నిలిపివేసి మరమ్మత్తులు చేస్తున్నందున ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని తెలియజేశారు.

## జన్మదిన వేడుకల్లో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ కుమారుడు వెంకట సాయి కార్తికేయ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్‌లో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, యువ నాయకులు కె.కృష్ణ, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్ల, జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, పట్టణ ప్రధాన కార్యదర్శి మునగనూరి రామ కృష్ణ, సీనియర్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: భూ రీ-సర్వేలో సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు రీ సర్వే డిటి ప్రశాంత్ అన్నారు. మండలంలోని మాధవరం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. వివిధ భూ సమస్యలపై 65 మంది రైతులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొన్ని గ్రామాల్లో రైతుల పొలాలు రీ-సర్వేలో సవరణకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రీ సర్వేలో రైతుల సమస్యలు వెంటనే పరిష్కారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ రేణుక, సర్వేయర్ మల్లికార్జున, గ్రామ కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని ఓగురు,వెంకటాద్రి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఓ రాము మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా 25 శాతం రాయితీతో రైతు సేవా కేంద్రాలలో శనగలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు తప్పనిసరిగా ట్రైకోడెర్మ విరిడి పౌడర్ తో విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలి అని సూచించారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. ప్రస్తుత రబీసీజన్లో రైతులు పంటలకు భీమా చేసుకోవాలని తద్వారా భీమా వర్తిస్తుందని తెలియజేసారు,ఎకరాకు వరి కి 168,మినుము 38 , శనగ 56, వేరుశనగ 60 ప్రీమియం వరికి డిసెంబర్ 31 లోపల, మిగతా పంటలకు డిసెంబర్ 15లోపల చెల్లించుకోవాలని తెలియజేసారు. తదుపరి మినుము పంట పరిశీలించి మినుము లో రసం పీల్చే పురుగులు ఆశించకుండా మొదటిగా వేప నూనె 10మి. లీ ఒక లీటర్ నీటికి మరియు క్లోరో పైరిఫాస్ 2.5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ ఖాసిం, ఒగూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కె శరత్ కుమార్, పశు వైద్య సహాయకులు షేక్ షాజహాన్,వెంకటాద్రి పాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### గుడ్లూరులో...

మండలంలోని చేవూరు, రావూరులో గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వి. రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. రైతులకు తమ యొక్క పంట పొలాలకు సంబంధించి అన్ని సహాయ సహకారాలు అందించేందుకు మండల వ్యవసాయ శాఖ తరపున అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ నుండి ఎస్ కే యం భాష, గ్రామ సర్పంచ్లు నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రాము, పి.శైలజ, ఏహెచ్ఎఎస్ ఆర్ చైతన్య, ఎం గోపి ,కమ్యూనిటీ, నాచురల్ ఆర్మీ సిబ్బంది రేవతి, ఐ సి ఆర్ పి మౌనిక రైతులు పాల్గొన్నారు.

# ట్రూ ఆఫ్ చార్జీలను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలి

## బిసిపిఎం మండల కన్వీనర్‌గా తలపనేని రామారావు ఎంపిక



పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజానీకం పై అధిక విద్యుత్ భారాలు మోపేందుకు అమలు చేస్తున్న విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ప్రజలపై విద్యుత్ అధిక భారాలు పడకుండా చూడాలని, కౌలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, 70శాతంగా ఉన్న కౌలు వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నుంచి వచ్చే వ్యవసాయ రాయితీలను కౌలు రైతులందరికీ అందే విధంగా చేసి కౌలు రైతులను ఆదుకోవాలని. గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తున్న మద్యం బెల్ట్ షాపులను నిలిపివేయాలని, గ్రామీణ ప్రజలు మద్యం బారిన పడకుండా చూడాలని సిపిఎం పంగులూరు మండల మహాసభ తీర్మానించింది. పంగులూరు మండల సిపిఎం మూడో మహాసభలు మంగళవారం పంగులూరులోని కామ్రేడ్ సరికొండ అంజమ్ రాజు, కామ్రేడ్ సారీ కుక్క ఏసోబు నగర్ (రోటరీ భవన్) లో జరిగాయి. సీనియర్ నాయకులు మానం హరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని, నిత్యవసర వస్తువులు ధరలు ఈ పదేళ్ల కాలంలో విపరీతంగా పెరిగాయి అన్నారు. ధరలు పెంచడం ద్వారా 24 లక్షల రూపాయలు భారం ప్రజలపై పడిందని చెప్పారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ చెప్పిన అవి అమలు జరగలేదని, నిరుద్యోగం ఇంకా పెరిగిందని గంగయ్య విమర్శించారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో గత పదివేల కాలంలో అనేక ఇబ్బందులు వచ్చాయని రైతాంగాన్ని కదిలించి, వారు పడుతున్న ఇబ్బందులపై పోరాడాలన్నారు. పేదల బాధలు, ఆర్తనాదాలు బయట ప్రపంచానికి తెలియటం లేదని, శ్రమజీవులుగా, కష్టజీవులుగా వ్యవసా యాన్ని కొనసాగిస్తుంది కౌలు రైతులేనని, వారికి అండగా పార్టీ పని చేయాల్సిన అవసరం ఉందని రంగారావు కోరారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి తలపనేని రామారావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు, బాబురావు, తదితరులు ప్రసంగించారు.

**సిపిఎం మండల కార్యదర్శిగా తలపనేని రామారావు**

సిపిఎం పంగులూరు మండల కన్వీనర్ గా తలపనేని రామారావు ఏంపిక చేశారు. కమిటీ సభ్యులుగా రాయిని కృష్ణకుమారి, పాలపర్తి ఏలియా, మానం హరిబాబు, పూసపాటి సుబ్బరాజు, నాయపాము ప్రభాకర్ లను ఎంపిక చేశారు.

## పుట్టవారిపాలెంలో వ్యక్తి మృతి

సంతమాగులూరు మేజర్‌న్యూస్

మండలంలోని పుట్ట వారి పాలెం ఆటో రోడ్డు నందు వెంకటాద్రి షాపు ముందువైపు రోడ్డుపై పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం కోన కంచి వారి పాలెం గ్రామానికి చెందిన గర్నెపూడి చిన్న లాజరు అనే వ్యక్తి మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల సమయంలో మృతి చెంది ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

స్థానిక ఎస్సై పట్టాభి రామయ్య వెంటనే ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతిని ఉన్నట్లు తెలిసింద నీ పూర్తి సమాచారం చేయాల్సి ఉందని ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు

## ఘనంగా నాగులచవితి వేడుకలు

సంతమాగులూరు మేజర్ న్యూస్

మంగళవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఏల్చూరులోని నాగమయ్య పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని అని దేవాల యాలలో జంట నాగులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మృుక్కులు తీర్చుకున్నారు.

# అపరిచిత వ్యక్తులతో సెల్‌ఫోన్‌లో మాట్లాడడం ప్రమాదకరం:ఎస్ఐ



పంగులూరు, మేజర్ న్యూస్: అపరిచిత వ్యక్తులతో సెల్ఫోన్ ద్వారా మాట్లాడడం, చాటింగ్ చేయడం ప్రమాదకరమని, ఇది విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందని రేణింగవరం ఎస్సై వినోద్ బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని కొండమంజు లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆన్లైన్ గేమ్స్ ఆడటం ద్వారా వచ్చే పర్యవసా నాలు, కలిగే ఇబ్బందులు ఆర్థిక నష్టాలు గురించి ఆయన తెలియజేశారు. మంచి క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విద్యార్థులుగా విద్యార్థులు సాధించే అవకాశాలు ,విజయాలు, పొందే కీర్తి ప్రతిష్టలను గురించి తగు ఉదాహరణలతో ఆయన వివరించారు. బాల బాలికలలో స్ఫూర్తిని నింపారు. విద్యార్థిని విద్యార్థులందరికీ లైఫ్ స్కిల్స్ కు సంబంధించిన అంశాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో సెల్ఫోన్ ద్వారా జరిగే చాటింగ్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కోటేశ్వరరావు, ప్రభాకర్, స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సమద్, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బత్తుల రామకోటిరెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది పాల్గొన్నారు.

## అనధికార బారెన్ నిర్మించిన వారిపై కఠిన చర్యలు

**పొగాకువేలం నిర్వహణ అధికారి ఎం.కిరణ్ కుమార్**



పొన్నలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చెరువుకొమ్ము పాలెం గ్రామం లో పొగాకు పంట నియంత్రణ, నారు మళ్ళ యాజమాన్యం పొగ నాట్లు విడుపులు, అంతర్ సేద్యం, నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, ఎరువుల యాజమాన్యంలపై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి ఎం.కిరణ్ మాట్లాడుతూ రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పంట పండిచాలని అనది కార బ్యారన్ లు నిర్మాణం చేపట్ట వద్దని తెలిపారు. అలా చేస్తే చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. నారు మళ్ళ లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని దీని ద్వారా నాణ్యమైన నారు వస్తుందని అన్నారు. నారు మల్లలో విపరీతంగా మందులు వాడకూడదని చెప్పారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ వి శివ కుమార్ మాట్లాడుతూ వివిధ దేశాలలో పొగకు ఉత్పత్తి, దిగుబడి, డిమాండ్ మరియు సప్లై గురించీ వివరించి పంట నియంత్రణపై దృష్టి సాదించి లాబదయమైన ప్రత్య మ్నాయ పంటలు సాగుపై దృష్టి సాధించాలని కోరారు .పొగాకు రైతులు విధిగా ప్రతి ఒక్కరూ10 మొక్కలు వేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. దీని వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలి పారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పల్లిరాజశేఖర్,ఉన్నం శ్రీనివాస్, శ్రీ రామాంజనేయులు,బోర్డు సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ బహిరంగ సభ కరపత్ర ఆవిష్కరణ



అద్దంకి మేజర్‌న్యూస్: మాదిగల ఆత్మీయ బహిరంగసభ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ భవనము నందు మంగళవారం సాయంత్రం జరిగింది. నవంబర్ 11న ఒంగోలులో జరుగు మాదిగల ఆత్మీయ బహిరంగ సభకు సామాజిక పరివర్తకులు మందకృష్ణ విచ్చేయు చున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంనకు ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం, మాదిగ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వంగవరపు రమేష్, మాదిగ ఉద్యోగుల సంఘం అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు అనపర్తి రమేష్, ప్రధాన కార్యదర్శి గంగవరపు సిద్దు, బుజ్జి బాబు, సీనియర్ నాయకులు పూనూరి నరేంద్ర, చక్రవర్తి, కోటయ్య, మున్నంగి కోటేశ్వరరావు, ఎలీషా, ఉదయ్ కుమార్, తాళ్ల శ్రీనివాసరావు, అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్కాలు పాటిస్తే ఆరోగ్యం సురక్షితం

**- వ్యవసాయ అధికారి రాధ వెల్లడి -**



పామూరు, మేజర్‌న్యూస్ : అన్నదాతలు సాగు చేసిన పలు రకాల పంటలకు వ్యాధులు ప్రబలినప్పుడు రైతులు చిట్కాలు పాటిస్తే ఆరోగ్యం సురక్షితం అని మండల వ్యవసాయాధికారి కె. రాధ అన్నారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం దూబగుంట పంచాయితీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కె.రాధ మాట్లాడుతూ పంటలను కాపాడుకునేందుకు పురుగుమందులను పిచికారి చేసే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మందులను పిచికారి చేసే సమయంలో శరీరంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు శరీరం మొత్తం కప్పిపుచ్చేలా దుస్తులను ధరించాలన్నారు. మందు పిచికరి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే శరీరంలోకి ప్రవేశిస్తే తల తిరగడం, వాంతులు, దద్దుర్లతో పాటు ఏర్పడే అవకాశం ఉందన్నారు. నివారణకు ముఖానికి మాస్కు ధరించడమే కాకుండా శరీరం మొత్తం కప్పేలా దుస్తులను ధరించాలన్నారు. పంటలకు పిచికారి చేసిన అనంతరం చేతులను సబ్బుతో పరిశుభ్రంగా శుభ్రపరచుకోవాలన్నారు.

## నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గ్రామంలో ఉన్న 15 సచివాలయ కార్యాలయం సిబ్బందికి నైపుణ్య గణనపై శిక్షణ కార్యక్రమం నిర్వాహకులు మధు బాబు పేర్కొన్నారు. ఈ శిక్షణలో ప్రధానం 15 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయసు గల వారికి 2024 సంవత్సరం వరకు ఇచ్చిన వ్యాప్ ద్వారా సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి నైపుణ్య గణన నేర్చుకున్న అంశాలను ఈ యాప్ ద్వారా సేకరిస్తారని ఈ శిక్షణలో అవగాహన కల్పించడం జరిగిందని నిర్వాకుడు మధు బాబు తెలిపారు.

## బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి మరో వ్యక్తికి తీవ్రగాయాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: నిన్న రాత్రి జరిగిన చందోలు హైవే మీద రోడ్డు యాక్సిడెంట్లో వ్యక్తి మృతి. కర్లపాలెం గ్రామానికి చెందిన అక్కల కృష్ణా రెడ్డి అను అతను చెరుకుపల్లి మండలం అక్కల వెంకటరెడ్డి పాలెం వెళ్ళి తిరిగి తన మోటార్ సైకిల్ పై తిరిగి కర్లపాలెం వెళుతుండగా చందోలు హైవేలో ఎదురుగా వచ్చిన వ్యక్తి ని తప్పించ బోయి ప్రమాదవశత్తూ బైక్ పైన నుండి కిందకు పడి తలకు తీవ్ర గాయాలై ప్రమాద స్థలలోనే మృతి చెందాడు.మృతుని భార్య రాధిక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందోలు ఎస్ ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ తెలిపారు.

## జిపిడిపి, బిపిడిపి తయారీపై రెండు రోజుల శిక్షణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: మొదటి విడతగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 28 మండలాల నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విస్తరణాధికారి, క్రీయాశీ లకంగా ఉండే ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు, ఒక డిజిటల్ అసిస్టెంట్‌కు జిపిడిపి, బిపిడిపి తయారీపై 2 రోజుల శిక్షణా కార్యక్రమం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ హాల్, సౌత్ బైపాస్ రోడ్ ఒంగోలు నందు నిర్వహించారు. ఈ ట్రైనింగ్ ప్రొగ్రాంకు జిల్లా పంచాయతీ అధికారి, ఉప ముఖ్యకార్య నిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, డివిజనల్ లెవల్ డెవలప్మెంట్ అధికారి, కనిగిరి, రిసోర్స్ పర్సన్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయు అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు.



# లక్షలు ఖర్చుపెట్టి మరమ్మతులు..మళ్లీ నిరుపయోగంగానే!



బల్లికురవ మేజర్ న్యూస్: మండల పరిధిలోని అంబడపూడి గ్రామం నందు హిందూ స్మశాన వాటికను లక్షల రూపాయలతో నిర్మించి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.స్మశాన వాటిక ఏర్పాటు చేసి ఎన్నో సంవత్సరాలు గడిచిన నిరుపయోగంలో ఉండటంతో ప్రజలకు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి.పిచ్చి చెట్లతో నిండిన స్మశాన వాటికను తక్షణమే పంచాయతీ అధికారులు అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటిక కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసిన నాణ్యతలేని నిర్మాణాలు కట్టి ప్రారంభానికి కూడా నోచుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.గతంలో ఉన్న కలెక్టర్‌కు, ఉన్నత అధికారులకు ఎన్నో సార్లు స్మశాన వాటిక అభివృద్ధి గురించి విన్నవించుకోవడం జరిగింది కాని ఎవరు కూడా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత స్మశాన వాటిక ముళ్ళ చెట్లలతో చాలా అద్వానంగా మారిందన్నారు.అయితే అభివృద్ధి కార్యక్రమాలు అరకొరగా సాగడంతో ప్రజలకు ఇబ్బందులూ తప్పడం లేదు అన్నారు.ఒక వైపు స్థలం సరిపోకపోవడం వల్ల గుంతలో ఉన్న శవ ఎముకలని తీసి అదే గుంతలో ఇంకో శవాన్ని పుడుస్తున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులతో పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.అలాగే స్మశాన వాటికలో కనీస వసతులైన త్రాగు నీళ్లు,వీధి లైట్లులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# గుడ్ అండ్ బ్యాక్ టచ్ పై విద్యార్థులకు అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో మైనర్ బాలికలు, మహిళల పై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని పలు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు గుడ్ , బ్యాడ్ టచ్, మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ ల గురించి, వాటి బారినపడకుండా అప్రమత్తంగా వ్యవహరించవలసిన విధానాల గురించి అవగాహన కల్పించారు.జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో దానికి కావలసిన స్ఫూర్తినిస్తూనే అదే సమయంలో భవిష్యత్తులో అనుకోని అపద ఎదురైతే ఏ విధంగా ఎదుర్కోవాలి, ఏ విషయాన్ని ఎవరితో పంచుకోవాలి, మొదట ఎవరికీ చెప్పాలి, పోలీసులు సహాయం ఎలా తీసుకోవాలి అనే విషయాల గురించి పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్ గురించి బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు తప్పించి బయట వ్యక్తులు ఎవరైనా శరీరంలో ఎక్కడెక్కడ చేతులు వేస్తే అది బ్యాడ్ టచ్ అవుతుందో తెలుసుకోవాలని సూచించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు బ్యాడ్ టచ్ చేయటానికి ప్రయత్నిస్తే వెంటనే గట్టిగా అరిచి అక్కడ నుండి వెళ్ళిపోవాలని, సదరు విషయం ఉపాధ్యాయులకు గాని, తల్లిదండ్రులకు గాని, పోలీస్ వారికి గాని తెలియజేస్తే వారికి వెంటనే సాయం అందుతుందని తెలిపారు. క్రమశి క్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాల సమీపాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే వెం టనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ప్రకృతి వ్యవసాయ పొలాలు పరిశీలన



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు మండలం రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి.వి. రాయుడు మండలంలో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయం పొలాలను పరిశీలన చేయడం జరిగింది. దొడ్డవరం గ్రామంలోని ప్రకృతి వ్యవసాయం రైతు అయిన రామాంజనేయులు వేసిన వక్క తోటలో అంతర పంటలైన అరటి, మునగ, సపోటా, జామ, మామిడి, సీతాఫలం, కాఫీ, కొబ్బరి, కూరగాయ మొక్కలైనా పొట్లకాయ, బీర, కాకర, సొర దోస, టమోటా, మిరప ఏగ్రేడ్ మోడల్‌ను సందర్శించి వారి అనుభవాలను తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా అమలు చేస్తున్న పద్ధతులను ఆదాయ వ్యయాలను అడిగి తెలుసుకున్నారు. ఇలా మోడల్స్ వేయడం వలన తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అంతేకాకుండా మన ఆరోగ్యంతో పాటు నేల ఆరోగ్యం కాపాడిన వాళ్ళం అవుతామని ఒక పంట గిట్టుబాటు ధర లేకపోయినా మరో పంట ద్వారా గిట్టుబాటు ధర పొందే అవకాశం అన్నారు. వాడితో పాటు అధిక లాభం పొందాలంటే రైతులందరూ ప్రతి వ్యవసాయం ఒక మొగ్గు చూపాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమానికి డీపీపీ శ్రీకాంత్, మెంటర్, రామాంజనేయులు, ఆర్గానిక్ నేచురల్ ఫార్మింగ్ సునీల్, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# టెట్ ఫలితాల్లో శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ







ఒంగోలు, మేజర్‌న్యూస్: అక్టోబర్ 2024లో జరిగిన టెట్ -1-ఏ ఫలితాల్లో నగరంలోని అంజయ్య రోడ్డులో ఉన్న శ్రీవికాస్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె. మోహన్‌రావు, డైరెక్టర్ పి. వీరయ్యలు అభినందించారు. ఒంగోలు చెందిన పి. చందనశ్రీ జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు 140.73/150, ఈ. మేరి రాణి 140/150, కె. అంజమ్మ 136.95/150, ఐ. మౌనిక 134.07/150, డి. ప్రభావతి 134/150 మార్కులు సాధించారు. 130పైగా మార్కులు సాధించిన 20 మంది, 125కిపైగా సాధించిన వారు 50 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కోచింగ్ కరస్పాండెంట్ కె. మోహన్‌రావు, డైరెక్టర్ పి. వీరయ్యలు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన మారెళ్ళ సదాశివరావు 50 సంవత్సరాలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు చిన్నగంజం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన మునుసుబు మారిల్ల వెంకటేశ్వర్లు కుమారుడు సదాశివరావు బైక్ పై మంగళవారం నాడు ఉప్పుగుండూరు టోల్గేట్ వద్దకు రాగా చీరాల వైపు నుండి ఒంగోలు వెళుతున్న లారీ ఢీకొట్టగా మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న సదాశివరావు అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు సదాశివరావు మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తికి దగ్గర బంధువు ఆయన అకాల మరణం పట్ల సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంతో పాటు రూరల్ గ్రామాలలోని 18 సంవత్సరాలు నిండిన యువతి, యువ కులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చెసుకోవాలని ఎ.ఈ.ఆర్.ఓ, తహసీల్దార్ శ్రావణ్ కుమార్ కోరారు. 1-1-2025 నాటికీ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కుకు అర్హులు అని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 9, 10, 23, 24 తేదీలలో స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బి.ఎల్.ఓలు తప్పనిసరిగా తమ కు కేటాయించిన పోలింగ్ బూత్‌లు వద్ద అందుబాటులో ఉండాలని కోరారు. ఫారం 6 ఓటర్ చేర్పులుకు, ఫారం 7, డబుల్ ఎంట్రీ మరణించిన దాకలు చేయాలని కోరారు. ఫారం 8 ఓటర్‌ల సవరణల కోసం ఉపయోగించాలని ఎ.ఈ.ఆర్.ఓ కోరారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి

**- డిప్యూటీ ఇంజనీర్ రమేష్**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పల్లె పండగలో మంజూరైన సిమెంట్ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ ఇంజనీర్ రమేష్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల ఇంజనీరింగ్ కార్యదర్శులతో సమావేశమై మండలంలోని అన్ని సిమెంట్ రోడ్లను పూర్తి చేయాలని ఆయన నిర్దేశించారు. నాణ్యతకు ప్రాధాన్యత నివ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ.రవి, ఆర్.డబ్ల్యు సి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సంప్రదాయాలకు విరుద్ధంగా వక్ఫ్ సవరణ బిల్లు: రసూల్ మహమ్మద్



పొదిలి, మేజర్‌న్యూస్: ముస్లింల సాంప్రదాయాలకు విరుద్ధంగా వక్ఫు బోర్డుకు సవరణ బిల్లు పెట్టడం విరుద్ధమని టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ మహమ్మద్ అన్నారు. ముస్లింల తరపున టీడీపీ ఎప్పుడూ అండగా నిలపడే ఉంటుం దన్నారు.జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునా యుడు వక్ఫ్ సవరణ బిల్లులో లోపాలను అడ్డుకుంటాం అని ముస్లిం మత పెద్దలకు మాటిచ్చారని రసూల్ పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డుకు ఎలా ఆదాయం పెంచాలో, ఎలా ఖర్చు పెట్టాలో అధికారం ఉంటుంది అధికారా లను తొలగించాలనే అంశాన్ని మేము వ్యతిరే కిస్తున్నాం´మన్నారు. ముస్లింల హక్కులకు భంగం కలిగిస్తే మేము సహించబోమని ముస్లింల హక్కుల కోసం పోరాడతాం అని రసూల్ తెలిపారు.

## రీ సర్వేలో తప్పులు ఉంటే సరి చేసుకోవచ్చు : తహసిల్దార్ సురేష్

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : భూ రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూముల కొలతలు, విస్తీర్ణ నమోదాల్లో తప్పులు ఉన్నట్లయితే సరి చేసుకునే వీలుందని తహసిల్దార్ కే. సురేష్ అన్నారు. మంగళవారం అంబాపురం, చింత గుంట్ల గ్రామాల్లో రి సర్వే పూర్తి అయిన సందర్భంగా మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ మాట్లాడుతూ రైతులు వెబ్లాన్ వన్ లో ఉన్న భూమికి వెబ్ ల్యాండ్, 2లో ఉన్న భూమికి వ్యత్యాసం ఉన్న ఎడల తగిన ఆధారాలతో గ్రామ సభలో అర్జీలు ఇవ్వవచ్చు అన్నారు. అంతేకాక రీసర్వేలో జాయింట్ ఎల్ పిఎంలుగా ఉన్న భూములను, డిఎస్ పెండింగ్ లు,సబ్ డివిజన్ చేయుటకు రైతులు దరఖాస్తు ఇచ్చుకోవచ్చునని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే పూర్తయిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ రెడ్డి, వీఆర్వో మౌనిక, శ్రీనివాసరెడ్డి, సర్వేయర్లు, సర్పంచులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కఠోర కృషితో బంగారు భవితకు బాటలు వేసుకోవాలి - ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులు సరైన ప్రణాళిక, సమయ పాలన, కఠోర కృషితో బంగారు భవితకు బాటలు వేసుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలగా నిలిచిన వారికి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నగదు బహుమతులను అందజేశారు. పోలీస్ సిబ్బందికి 'ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు', 'విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర' అనే అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతికి రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి రూ. 3 వేలు, తృతీయ బహుమతి రూ. 2 వేలు ప్రకారం నగదు బహుకరించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరులకు నివాళిగా, వారి త్యాగాలను యువతకు పరిచయం



చేయడం కోసం చేపడుతున్న ప్రేరణాత్మక కార్యక్రమాల్లో వ్యాసరచన పోటీలు ఒకటి అన్నారు. ఈ వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని, పోలీసు సిబ్బంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతంగా రాసారని విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ

పంగులూరు, మేజర్ న్యూస్: విద్యార్థినుల ఉజ్వల భవిష్యత్తు కోసం రోటరీ క్లబ్ చేయూతనందిస్తుందని, ఉత్తమంగా చదివి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు కార్యదర్శి బత్తుల వీరనారాయణ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వెల్జాన్ ప్రాజెక్టు సౌజన్యంతో మంగళవారం పంగులూరులో ఐదుగురు విద్యార్థినులకు సైకిళ్ల ను అందజేశారు. ఈ సందర్భంగా పంగులూరు రోటరీ భవన్ ముందు జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కాలేషావళి, క్లబ్ క్యాంప్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, క్లబ్ సభ్యుడు రాయని రామారావు మాట్లాడుతూ సమాజానికి అవసరమయ్యే ఎన్నో కార్యక్రమాలను రోటరీ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. రోటరీ మహిళా సాధికారిక ప్రోగ్రాంలో భాగంగా బాలిక విద్యను ప్రోత్సహించేందుకు సైకిలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పంగులూరు గ్రామానికి చెందిన మేక దివ్యశ్రీ, తన్నీరు అర్చన, జనకవరం గ్రామానికి చెందిన ఏజెండ్ల స్వాతి,



చందలూరు గ్రామానికి చెందిన బాచిన జహారిక, కొండ మంజులూరు గ్రామానికి చెందిన బత్తుల మానస కు సైకిళు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు చిలుకూరి ప్రసాద్ నాయుడు, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), మాజీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, గుర్రం ఆంజనేయులు, బాచిన ఆంజనేయులు, వీఆర్వో బాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "ఆశా డే" కార్యక్రమం

గుడ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గుడ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో ఖాదర్ వలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు మాట్లాడుతూట్ టిబి వ్యాధి నిర్ధారణ పరీక్షలు కోసం ప్రతి ఒక్క ఆశ కార్యకర్త తమ గ్రామాల పరిధిలో స్పూటం ( గళ్ళ పరీక్షలు ) శాంపిల్స్ ను సేకరించడం జరగాలని, వారం నుండి జ్వరం, దగ్గు ఉన్న వారి



నుండి స్పూటం ను సేకరించి మండల ఆరోగ్య కేంద్రం నందు ఉన్న ల్యాబ్ కు పంపించాలని ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. ఈ విధంగా చేయడం వల్ల మండలంలో టిబి వ్యాధి వ్యాప్తి ని అరికట్ట వచ్చునని, ఇతరులకు వ్యాధి వ్యాపించడాన్ని నిరోధించ వచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కరరావు, వెంకటేశ్వర్లు ,వరలక్ష్మి, సుశీల, ఫార్మసిస్టు లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



(గత సంచిక తరువాయి.....)

**18. క్రింది ఖండాలను ఆరోహణ క్రమంలో అమర్చండి.**
1. దక్షిణ అమెరికా, ఉత్తర అమెరికా, ఆఫ్రికా, ఆసియా
2. ఆసియా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా
3. ఆస్ట్రేలియా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆఫ్రికా
4. ఉత్తర అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా

**19. క్రింది వానిలో పశ్చిమార్ధ గోళంలో లేని ఖండాలను గుర్తించండి.**
1. ఉత్తర అమెరికా 2. యూరప్
3. ఆఫ్రికా 4. ఆసియా

**20. క్రింది వాటిలో రేఖాంశాల గురించి సరైన వాక్యాన్ని గుర్తించండి.**
ఎ. రేఖాంశం పటం పొడవును లేదా ఎత్తును సూచిస్తుంది.
బి. రేఖాంశాలు పూర్తి వృత్తాలు కాదు.
సి. ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది.
డి. రేఖాంశాలను మెరిడియన్లు అని కూడా అంటారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**21. క్రింది వాటిని జతపరుచుము.**
1. $66^{0}\ {}^{1}/_{2}$ ఉత్తర అక్షాంశం — ఎ. అంతర్జాతీయ దినరేఖ
2. $66^{0}\ {}^{1}/_{2}$ దక్షిణ అక్షాంశం — బి. ఆర్కిటిక్ వలయం
3. $180^{0}$ తూర్పు పడమర రేఖాంశం — సి. ఉత్తర ధృవం
4. $90^{0}$ ఉత్తర అక్షాంశం — డి. అంటార్కిటిక్ వలయం
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**22. ఆకాశం పైనుండి చూస్తే సూర్యకాంతి పడే భాగాన్ని ఏమంటారు?**
1. ఇతివృత్తం 2. ప్రకాశవృత్తం
3. ప్రకాశవంతమైన ప్రాంతం 4. దీర్ఘమైన వృత్తం

**23. భూ కేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు ఎవరు?**




1. టాలమీ
2. నికోలస్ కోపర్నికస్ 3. ఇమ్మాన్యుయల్ కాంట్
4. జీన్స్ & జెఫ్రిన్

**24. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) : రేఖాంశాలను మధ్యాహ్న రేఖలని కూడా అంటారు.
కారణం (ఆర్) : రేఖాంశాలను మెరిడియన్స్ అంటారు. మెరిడియన్లు అనగా మధ్యాహ్నం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**25. లారేషియా మరియు గోండ్వానా భూ భాగాలను వేరు చేస్తున్నటువంటి దానిని గుర్తించుము.**
ఎ. హిమాలయాలు బి. టెథిస్ సముద్రం
సి. అంటార్కిటికా డి. ఆర్కిటిక్
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ మరియు డి

**26. క్రింది వాటిని జతపరుచుము**
1. భూ కేంద్రక సిద్ధాంతము — ఎ. ఇమాన్యుల్ కాంట్
2. సూర్యకేంద్రక సిద్ధాంతము — బి. ఆల్ఫ్రెడ్ వెజినర్
3. ఖండచలన సిద్ధాంతము — సి. నికోలస్ కోపర్నికస్
4. వాయు పరికల్పన సిద్ధాంతము — డి. టాలెమి.
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**27. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. సూర్యుడు చుట్టూ భూమి గంటకు 1,07,200 కి.మీ. వేగంతో తిరుగుతుంది.
బి. భూమి కేంద్రము 6000 కి.మీ. పైన ఉంటుంది.
సి. భూమి మొత్తం ఘనపరిమాణంలో భూ ప్రావారం 16%
డి. సూర్యుడికి భూమికి సగటు దూరం 147 మిలియన్ చ. కి.మీ.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**28. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. మానవ చరిత్ర అంతా పసుపుపచ్చ వృత్తంలోని చిన్న చుక్కలో జరిగిందని కార్ల్ గాన్ పేర్కొన్నారు.
బి. అంతరిక్షం నుండి భూమిని తీసిన ఫోటోను పాలిపోయిన నీలం చుక్క అంటారు.
1. ఎ మరియు బి రెండూ నిజమైనవి.
2. ఎ తప్పు మరియు బి నిజమైనది.
3. ఎ నిజమైనది కాని బి తప్పు
4. ఎ మరియు బి రెండూ తప్పు

**29. భూమిని ప్రధానంగా ఎన్ని పొరలుగా విభజించవచ్చు?**
ఎ. భూ పటాలము బి. భూ ప్రావరం
సి. భూ కేంద్ర మండలం
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**30. క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**
1. డిగ్రీలను ( 0 ) లలో తెలియజేస్తారు.
2. నిమిషాలను ( ׀ ) లలో తెలియజేస్తారు.
3. సెకండ్లను ( ׀׀ ) లలో తెలియజేస్తారు.
4. ఉష్ణోగ్రతను ( = ) లలో తెలియజేస్తారు.

**జవాబులు :**
18)1, 19)4, 20)4, 21)3, 22)2, 23)1, 24)1, 25)2, 26)3, 27)4, 28)1, 29)3, 30)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.